Reg. No. 1118 315691 దినపత్రిక రెండు అణాలు

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

Vol. 30. Andhra Patrika Madras, Monday, 26-7-43 No. 97

కాంగ్రెసు ఆదర్శాన్ని మనం అనుసరించాలి

జస్టిసుపార్టీ పెద్దలకు సర్. పాత్రో సలహా

'జాతీయైక్యతను విస్మరించరాదు'

పార్టీ పునర్నిర్మాణావసరము

మదరాసు, జూలై 26:—

జస్టిసుపార్టీ ప్రముఖుల సభ నిన్న సాయంకాలము మై. యం. ఎ. ఎ. భవనములందు సర్ ఎ. పి. పాత్రో (పార్టీ ఉపాధ్యక్షులు) గారి అధ్యక్షతను సమావేశమయ్యెను. సుమారు 80 మంది సభ్యులు వచ్చిరి. వారిలో 36 మంది కార్యనిర్వాహక సభ్యులు, 20 మంది నగరములో ప్రతినిధులు, యితరులు జయిట్ జిల్లాలవారు. పార్టీ నాయకుడు ఇ. వి. రామస్వామినాయకరు గారు జబ్బుగ నున్నందున ఊరు రోజుల క్రిందటనే మదరాసు విడచిపోయిరి.

సర్ పాత్రో గారు ప్రారంభోపన్యాసమునందు, జస్టిసుపార్టి మహాసభ చాల కాలమునుండి జరుగలేదనియు కార్యదర్శి మాడేంద్ల క్రిందట రాజీనామా చేస్తే తిరిగి పోయాకైన ఎన్నలోబడలేదనియు, ఏడాది నుండి యీ పార్టీ పనిచేయలేదని చెప్పవచ్చునియు, కార్యనిర్వాహకవర్గమే యీ స్థితికి బాధ్యత వహించవలెనియు, యిపుడయిన గడచినదేదో మరచి అందరు కలసి పనిచేయాలని కోరిరి.

బి. వి. రామస్వామినాయుడు (రామ్నాడు) సభకు సందేశమంపుచు బ్రిటిషువారికి ఎట్టి మరణములేక దాసోహం అని ప్రకటనం చేయుటచేతను జాయకుల యిష్టానుసారం వారికౌకార్యార్థం పార్టి విధానం మారుస్తు ఉండుటచేతను యిట్టి హీనస్థితికి యీ పార్టీ వచ్చిందనిని. ఇపుడైన స్పష్టమైన రాజకీయాదర్శములు నిర్ణయించుకొని సాంఘిక విషయాలు యితరులకు విడచిపెట్టినచో పార్టీ జాగుపడగలదు. ఉద్యోగాశలేని వృద్ధులు అనుభవజ్ఞులను జాయకవర్గంగా నెందుకొని పనిచేయాలని సూచించిరి. బి. రామచంద్రారెడ్డి, కె. ఆర్. కె. వెంకట్రాగంగిరెట్టిగార్లుకూడ సందేశాలంపిరి.

సి. బాలసుబ్రహ్మణ్యంగారు రుపన్యాసకర్తలు చదువుగ పనిచేయించుటకు పార్టీలో క్రొత్త ఉత్సాహం కలిగించాలనిరి. లేదనుచో జరిగిన సభలో మిద్దాపురం రాజాగారు, సి. వి. కృష్ణయ్య చౌదరిగారు, కె. సి. సుబ్రహ్మణ్యం కెట్టిగారు, రంగరామానుజంగారు పాల్గొనిరి.

తీర్మానాలు

త్వరలో పార్టీమహాసభ జరిపించాలని తీర్మానింపబడెను. రాయలసీమ మలబారు ప్రజలు ప్రస్తుతి కి సానుభూతి తెలుపుచు ఆదటివారి సహాయార్థి ప్రతిపాదు చందాలివ్వాలని కోరుచు జేకొక తీర్మానము గావింపబడెను.

అహరసమస్య చాల భయంకరంగా నుందనియు, సరకు దాచుకొనే వారికైన, అధికలాభాలు తీసే వారికైని దండన తీసుకోవలెననియు, తీర్మానింపబడెను.

కార్యనిర్వాహకవర్గ సభ ఆగస్టులో జరపాలని నాయకులని కోరుచు తీర్మానించిరి.

బహుమత్య మవసరము

సర్ ఎ. పి. పాత్రో గారు ముగింపు ఉపన్యాసము నందు, దేశములో బహుమత్యము చాల అవసరమనియు, జస్టిసుపార్టి సభ్యులు తమ రాష్ట్రసమస్యల విషయాన్ని మాత్రమే దృష్టిపెట్టక, యావద్భారత సమస్య గూర్చి ఆలోచించాలనియు తెలిపిరి. "కాంగ్రెసేతర పార్టీలు ఆనేక ప్రకటనలు గానించి తీర్మానాలు చేసినవి కాని దేశములో కట్లా మంచి కట్టుదిట్టము గల పార్టీ కాంగ్రెసు పార్టీ లేదు. ఇతర పార్టీలన్నియు కాంగ్రెసుతో కలసి జాతీయోద్యమము పాల్గొనవలెను.

కాంగ్రెసు ఆశయమే మన ఆశయము

"కాంగ్రెసు భారతీయ జాతీయ భావము. అది అందరికి వర్తించునదైనది. స్వరాజ్యం స్వాతంత్ర్యభావం అది. జస్టిసుపార్టి స్థాపించిన పెద్దలు ఆ భావమే ఆ ఆశయమే కలిగియుండి జస్టిసు శబ్దమును ప్రారంభించిరి. ఆభావం జస్టిసుపార్టీలో తిరిగి ప్రవేశపెట్టవలెను. బ్రాహ్మణేతరులకు ఆనేక యిబ్బందులు లంచమివచ్చును. కాని వారు ఏమి ప్రత్యేక హక్కులను కోరామనుకొని ఆందోళనతో జాతీయైక్యభావం మరచి వికృతత్వం వీడకూడదు.

ఆనాడు కాంగ్రెసు భావం అంతరించుకొని. ఆ దృష్టి పాందుటకు కాంగ్రెసు అనుసరించిన పద్ధతులు విధానం జస్టిసువారికి పనికిరాకున్నవి. కాంగ్రెసువిధానంకన్న కాంగ్రెసు యొక్క ఆదర్శాలు ముఖ్యమైనవి. జస్టిసుపార్టీ ఆదర్శాలు గూడ ఆవే. స్వరాజ్యం స్వతంత్రాలన వాటిని చూచుట. ఈ స్వరాజ్యం భారతీయులందరి హిందువులకు మహమ్మదీయులకు క్రైస్తవులకు పార్సీలకు బ్రాహ్మణేతరులకు అందరికి సమానమే. వారికి అందరు కృషి చేయవలెను." అని సర్. పాత్రో గారు చెప్పిరి.

పి. బాలసుబ్రహ్మణ్యంగారు వందనము లర్పించుటతో సభ ముగిసెను.

రూజువెల్టుకు పోపు అనుమతి దెలుపలేదు

వాటికన్ రేడియో ప్రకటన

లండను, జూలై 24:—

రోమును అమెరికను విమానాలు దాడి చేసిన విషయమై పోపు రూజువెల్టుకు అనుమతి దెలిపెనను వార్త సత్య. అబద్ధమని వాటికన్ రేడియో శనివారంరాత్రి చెప్పెను. పోపుగారు అధికారిణ దెలిపినట్లు అక్కిసు వార్తాసంఘం పంపినవార్త నిరాధారమనియు ఇటాలియను వార్తాసంఘమును కొన్ని బ్రిటిషు వార్తాసంఘాలు రోము బిషాప్ జవబలను కార్డినల్ మార్టిన్‌గారికి పోపు వ్రాసిన లేఖను వారా తప్పులతో ప్రకటించెనియను వాటికన్ రేడియో అనెను. రోమను బాంబువేయుట గూర్చి రూజువెల్టు గారికి పోపు స్వయముగా బహు అధికారిణ దెలిపెననియు, దాడిజరిగిన రోజు సాయంత్రమే అమెరికను రాయబార ఉద్యోగి హారల్డు టిట్మాను గారు పోపుయొక్క సెక్రెటరి యటకు ఆహ్వానింపబడెననియు జర్మను వార్తాసంఘం ప్రకటించిన వార్తలకెట్టి ఆధారము లేదని యీ ప్రకటన దెలిపెను.

క్రైస్తవ పీఠంయొక్క అస్తిత్వంబులకు సరియైనట్లు వదంతులెక్కువగా వ్యాపించిన కారణమున యీప్రకటన చేయవలసివచ్చెను. పోపు అస్తిత్వలో సాన్‌లోరెంజో అను క్రైస్తవాలయపై చాలా పాడయ్యెనని మాత్రమే పోపు తెలిపెనుగాని పూర్తి ధ్వంసము యుద్ధ సమయ సంబంధమైన శిథిలమగుట విశేషమనుగానాలైనవి. కాని ఆలయం మొత్తము కేవలం పయస్ యొక్క సమాధి చెక్కుచెదరకున్నది. ఈక్రైస్తవాలయం నిలిగిన కొన్ని స్తంభాలు తప్ప పూర్తిగా శిథిలమైందని అక్కిసు దెలిపినవార్త సరికాదు.

కొంటులు క్రైస్తవాలయంనిండా బ్యూహపూర్వకంగా వేయబడకపోవుటచే మన పూర్వకముగా నమ్ముటకు పోపు సిద్ధంగాలేకయున్నట్లు ప్రకటనలు చేయుచున్నది. పోపు చేసిన ప్రకటన ఉభయపక్షముల కని ఉద్దేశింపబడెను గాని ఒకపక్షంవారికని మాత్రమేకాదు. రోమను బహిరంగపట్టణముగా ప్రకటించుట సార్థకమైనవిషయమే అయినప్పటికి అట్టిప్రకటనా యిప్పటివరకు గావింపబడకుండుట విచారకరమని పోపు ప్రకటనలో దెలుపబడెను. తటస్థదేశపు గల హక్కులను పురస్కరించుకొనియే పోపు క్రైస్తవాలయానికి కలిగిన నష్టాలు దెలిపెను. మతస్వాతంత్ర్యహక్కులకు భంగం కలుగుచున్నందుకే పోపుగారు అనుమతి దెలుపలేదని తెలుపబడెను.

ట్రిపోలీ అమెరికను సేనల వశమైనది

కటానియా యుద్ధరంగానికి కొత్త జర్మను సైన్యాలు

50 వేల యుద్ధఖైదీలు అమెరికను స్వాధీనమైరి

లండను, జూలై 25:—

అడ్జీర్సు నేడు ఇట్లు ప్రకటించెను:—

సిసిలీ దూర్చుకోస్తామీద జరిగిన ఉత్తరముగా బ్రిటిషుయుద్ధనౌకలు ఫిరంగుల తీవ్రముగా కాల్చెను.

రోము, జూలై 25:—

నేడు ఇటాలియను ప్రభుత్వమిట్లు ప్రకటించెను:—

ఉత్తరదేశంగుండును శత్రువులు బ్రిటిషు అమెరికను దేశదాసేనలు పలుమార్లు తీవ్రంగా దండెత్తివచ్చుచున్నారు. సిసిలీలో తీవ్రపోరాటం జరుగుచున్నది.

50 వేలమంది ఖైదీలు

సిసిలీ పశ్చిమభాగంలో అమెరికనులు 7 వ సైన్యం ఇంతవరకు 50 వేలమంది శత్రుసైనికులను యుద్ధఖైదీలుగా పట్టుకొనెను. 200 ఫిరంగులను స్వాధీనము చేసికొనెను. పశ్చిమాన కెవుమ్మా ప్రదేశమును మన వశమయినది.

కెండా నేలలో శత్రువులు బలములు బాగుగా పెరిగి పోరాడుచున్నది. అయినప్పటికి దేదాసేన మందుకు పోగల్గుచున్నది.

ప్రతిఘటన అత్యధికసైన్యంతో శత్రుసైన్యం చాలా పట్టుదలగానే పోరాడుచున్నది. శత్రుసైన్యమునకు చాలా జనష్టము కలుగుచున్నది. శత్రువులు గనిపెట్టలేనియుకుండా అడ్డుగు సైన్యం పోరాడుచున్నది.

ఇటలీలోని కొన్ని ప్రదేశములమీద మిత్రసేనలు 7వ నాడిజరిపి అనేక సైనికమార్గములను ధ్వంసము చేసెను.

లండను, జూలై 25:—

ఆడ్జీర్సు నేడు ఆదివారం రాత్రి ఇట్లు ప్రకటించెను:—

సిసిలీ యీశాన్యభాగంలో ఆక్షసేనలు అతిక్రూరంగా పోరాడుచున్నవి. ఆ ప్రాంతము దారుణ రక్తమయరణరంగముగా నున్నది.

ఇటాలియను సేనలున్నూ వారితో అక్కడకు చేరియున్నకొలది జర్మను దళములున్నూ మిత్రసేనల ధాటికి ఆగలేక సిసిలీ యీశాన్యప్రాంతమునకు పారిపోవుచున్నవి. ఎట్నా పర్వతప్రాంతమునకు పోవుచున్నవి. ఆ ప్రాంతంలోకైనా పట్టణములగా పోరాడితే సిసిలిని రక్షించవచ్చునేమో అనే ఆశతో అటు శత్రుసేనలు కట్టుదిట్టము చేసికొని అత్యాటోపంతో పోరాటమునకు తయారగుచున్నవి.

క్రొత్త యుద్ధరంగం

70 మైళ్లదూరము

రూజువెల్టు ప్రత్యేక విలేఖరి ఆడ్జీర్సుతుండి యిట్లు వ్రాయుచున్నాడు:—

కటానియా మైదానంలో ప్రవహించే యూరు నుమ్మయమైన వరులలో చేసిన దిట్టనిగా అరు వదియొక్క ఉత్తర తీరము జర్మనుసేనలు చేరియున్నవి. పశ్చిమతీరము నుండి కాటానియామీదుగా కాలాబ్రియా తోటవరకు 70 మైళ్లదూరము యీ యుద్ధరంగము విస్తరించియున్నది. ఈ ప్రాంతాలకు పోగల త్రోవలో ఎక్కువగా మందుగుండు వాట బడియున్నది. ఈ శత్రుసైనికశ్రేణి ఆవగి ఉత్తరతీరముపొట వాయవ్యంగా పర్వత ప్రదేశములమీదుగా టిర్రేనియను సముద్ర తీరమువరకు 216 మైళ్లదూరమున విస్తరించియున్నది.

ఇటలీ పర్వతములపాటున ఇటాలియను సేనలు భయంగా జంగోబస్తుగా చేరియున్నవి. ఇదట శత్రుసేనలు మంచిఫిరంగులతో అయస్తమైయుండుటవల్ల అత్యంతరక్షణకు ఇదివాల అనుకూలప్రదేశంగా ఉంది.

బ్రిటిషు యుద్ధనౌకలు బుధవారం రాత్రి బాయోర్నిమీదారేవుపై బ్రిటిషు యుద్ధనౌకల కొన్ని ఫిరంగులను కాల్చెను.

విమానాలపై దింపబడిన మిత్రసేన 5,000 మాత్రమే

చికాగో, జూలయి 24:—

అమెరికా సంయుక్త ప్రభుత్వపు అట్లాంటు యుద్ధనౌకా కార్యదర్శి యగు నాక్సు పాత్రికేయులకు చెప్పినట్లు సెలవు కలిగిన ప్రతి మేము తనకు నమ్మకముగా తెలిపెనని వారిలో చెప్పెను. మిత్రసేనలు వారు గ్రామమునకు చేరిన ఒకరు చెప్పెను. మిట్లరును కలిసికొనుటకు పూర్వమే ముసలోనీకి యీర్ష్యలు వచ్చి ఆదరంటపైగా పడిపోవుచుండెను. నిన్న నగరము ఆపుకొనుటకాలక పోయెను. జర్మనీవారు ఇటాలియనులపై అధికారము కలిగియుండి చేయుచూ కొట్టుటే ఇటలీ యుద్ధములో ప్రధానంచూపుకు కారణమని అతను మాటి మాటికి చెప్పుచుండెను.

కత్తులతో కామన్వెల్తులో ప్రకటన

లండను, జూలై 25:—

న్యూస్ క్రానికల్ పత్రికా రాజకీయవిలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు:—

త్వరలో, ఇటలీ పరిపాలనల విషయమున్నూ కామన్వెల్తులో ప్రధానిచర్చలు ప్రకటనగావిస్తాడు నన్నాడు. అదివారం రాత్రి ప్రసిద్ధ పోయిన తరువాత మంత్రులు యిష్టాగోష్ఠి సమావేశములు జరిగినవి. ఇటలీలో చేపట్టిన కార్యక్రమములన్నియు కటాలుముల పహారాలో ఉండబడినవి.

ముసలోనీ ఆనారోగ్యం కారణము

బర్లిను, జూలయి 25:—

"ముసలోనీ కొంతకాలమునుండి జబ్బుగానున్నాడు. ఈ కారణముచే ఇటలీ ప్రభుత్వములో మార్పు కలిగినది" అని ఇటాలియను న్యూస్ ఏజన్సీ ప్రకటించిన వార్తను జర్మను న్యూస్ ఏజన్సీ ఉల్లేఖించెను.

ముసలోనీ నుండివెళ్లితి చాలా అనుమానకలిగించు చున్నట్లు నెదరు పోలు క్రితమే తనకు నమ్మకముగా తెలిపెనని వారిలో చెప్పెను. వంటలి మిత్రసేనాధికారులకు చేరిన ఒకరు చెప్పెను. మిట్లరును కలిసికొనుటకు పూర్వమే ముసలోనికి యీర్ష్యలు వచ్చి ఆదరంటపైగా పడిపోవుచుండెను. నిన్న నగరము ఆపుకొనుటకాలక పోయెను. జర్మనీవారు ఇటాలియనులపై అధికారము కలిగియుండి చేయుచూ కొట్టుటే ఇటలీ యుద్ధములో ప్రధానంచూపుకు కారణమని అతను మాటి మాటికి చెప్పుచుండెను.

ముసలోనీ పదభ్రష్టత

మార్షల్ బడాగ్లియో ప్రధానిగ నియమించబడెను

ఇటలీ రాజుగారి ప్రకటన

ఇటలీ నిజాంతి, ఇటలీ ప్రధాన్నిహోదా సినరల్ ముసోలినీ రాజీనామాకు ఇటలీ రాజైన విక్టరీగారు ఆమోదించారు. మార్షల్ బడాగ్లియో ముసోలినీ స్థానంలో ఇటలీ ప్రధానిగ నియమించబడెను. ఇటలీరాజునూ, నూతనప్రధానియున్నూ ప్రత్యేక ప్రకటనలను చేశారు.

లండన్, జూలై 25:—

ఇటలీరాజు విక్టర్ ఎమానుయల్ జారీ చేసిన ఈక్రింది ప్రార్థన మేడమును నేటిరాత్రి రోంరేడియో ఉల్లేఖించెను:—

ఇటలీ సేనాధిపతులారా! నేను సర్వసేనాధిపత్యమును స్వీకరించుచున్నాను. ప్రతివారును నియమితస్థానమునందుండి తమబాధ్యతను నిర్వర్తింపవలెను. మెసిలోనులలోనీ తన ప్రభుత్వాధిపత్యమునకు ప్రధానిపదవికి, విదేశాంగ మంత్రిపదవికి దయ సంగిన రాజీనామాను పూర్వభాగముగీకరించి, అతనిస్థానే ఇటలీ సేనాధిపతియగు పీట్రో బడోగ్లియోను నియమించియున్నాను. ప్రజల సర్వతోముఖల సంక్షేమమును, భద్రతను నిర్వర్తింపనిచో నన్ను తీసివేసి పరిహరింపుము. అధికారధర్మాధికారమును కొంతమాత్రము అంగీకరింపను. పవిత్రమగు మనమాతృభూమి శరీరమునందు చేర్పబడిన గాయములనివియనై అందరికిని తెలిసియేయున్నవి. తన సేనల నిర్వర్తపరాక్రమముచేతను, ప్రజలందరి అచంచలదీక్షవల్లను ఇటలీ దేశము మరల కోలుకొనగలదు.

మార్షల్ బడాగ్లియో ప్రొక్లమేషను

నేటిరాత్రి క్రొత్త ఇటలీప్రధాని మార్షల్ బడాగ్లియో గావించిన ఈ క్రింది ప్రొక్లమేషనును రోమురేడియో ప్రకటించెను:—

సార్వభౌముని ఉత్తరవునకు తిరస్కారమైంది దేశముయొక్క సైనిక పరిపాలనమును నేను సర్వాధికారములతో స్వీకరించితిని. యుద్ధమింకను జరుగుచునేయున్నది. శత్రువు పంచియాత్ర జరిగిన రాష్ట్రములలోను, వ్యాపైన పట్టణములలోను దుర్భర కష్టనష్టములకు లోనైన ఇటలీ ప్రజలు పూర్వ సంప్రదాయ రక్షణ పరాయణులగుటచేత శాంతి సంగిన వాగ్దానములయందు నిశ్శ్వాసము కలిగియున్నారు. మన మాతృభూమి స్వయంభమైనట్టియు, మనందరికి అదర్శప్రాయమైనట్టి సర్వజనవర్తికి అందరము కలిసి పోగుపడవలెను. నేను నిర్వర్తింపవలసిన విధిని చక్రవర్తి స్పష్టముగాను, క్లుప్తముగాను తెలిపెను. ఈ విధిని నేను నిష్కర్షగా పరిపాలింతును. అక్షరక్షులు వారు, ప్రజాశాంతికి భంగముచేయ ప్రయత్నించువారు నిర్దాక్షిణ్యముగా అణచివేయబడుదురు. ఇటలీ చిరకాలము జీవించు గాక! రాజు చిరకాలము జీవించుగాక!

ఇటలీ జాతీయగీతము పాడిరి

లండను, జూలై 25:—

అర్ధరాత్రి సమయమున ఇంగ్లీషు బులిటిన్లలో సినర్ ముసలోనీ రాజీనామా సంగతి ప్రకటించిన తరువాత రోము రేడియో నూనూలు మారిగా ఫాసిస్టు గీతమునాపక, ఇటాలియను జాతీయగీతంపాడెను. ప్రసారము తారీఖు తెలిపి నప్పుడు, ఫాసిస్టు శకపంచవత్సరమును వదలివేసెను.

హిట్లరుకు, జర్మనీకి గొప్పదెబ్బ

లండను, జూలయి 25:—

రాయిటరు డిప్లొమాటిక్ విశేషకి యిట్లు వ్రాయుచున్నాడు:—

ఈ యుద్ధంలో అక్షరాజ్యములవారికి తగిలిన ప్రేటంలన్నిటిలోను ముసలోనీ రాజీనామా గొప్పది. అక్షరాజ్యములవారి నెందు స్థంభములలో నొకటి కూలిపోయినది. భవిష్యత్ పరిణామమునుగూర్చి భ్రాంత ఆశతో నేటిరాత్రి లండనుప్రముఖులీ వార్త నందుకొనిరి. ఇంతవరకు తెలిసిన సంగతులనుబట్టి నీతిగతులను స్పష్టంగా తెలిసికొనుటగాని, ముందేమి జరుగునో ఊహించుటగాని వీలుపడదు. ఇటలీరాజు సినర్ స్కోర్జాను నిలిపివేసి మార్షల్ బడాగ్లియోను నిలిపించెను. ఇటలీ యింకను మిత్రమండలితో యుద్ధము చేయుచున్నది. జాతీయపతాక చుట్టు చేరవలెనని ఇటలీప్రజలు కోరుచున్నారు. ఇటలీ యింకను యుద్ధముచేయుచున్న దేశమనుటచే ఆ దేశము లొంగిపోవుటకు మిత్రమండలి విజృంభణము సాగుచునేయుండును.

హిట్లరు సహాయము నిరాకరించెనా

లొన్డాన్ క్రిందను హిట్లరు సమక్షములో నిలకు జరిగిన సమావేశములు ముసలోనీ రాజీనామాకును సంబంధంలేదని చెప్పవీలు లేదు. తనకు సహాయము చేయవలెనని ముసలోనీ కోరిన కపటకోర్కెను హిట్లరు నిరాకరించి యుండునని నిశ్చయించవచ్చును. ఇటలీ ముసలోనీ అధికారమును, పలుకుబడి తగ్గిపోయెను. సినర్ స్కోర్జా ఫాసిస్టుపార్టీ వాయకత్వమును స్వీకరించినట్లు కనబడెను. దీనను ఈ వార్త చాలా విస్మయమును కలిగించెను. ముసలోనీ రాజీనామా ఇటలీ దుర్బల స్థితి ఫలితము, చిన్నముగా యుద్ధము. హిట్లరుకును, జర్మనీకిని యిది చాలా గొప్ప దెబ్బ.

ముసలోనీ నిర్బంధితుడయ్యెను

న్యూయార్కు, జూలై 25:—

న్యూయార్కు సైన్సు పత్రికకు స్విజర్లాండులోని బర్న్ నగరవిలేఖరి యిట్లు వ్రాసెను:— ముసలోనీయను న్యూస్ పేపర్ పార్టీ కార్యనిర్వాహకుడు కార్యదర్శియగు ముసలోనీయొక్క యుగళరుమంత్రులున్ను వారియిండ్లలోనే నిర్బంధితులుగా ఉంచబడిన ఇటలీనుంచి స్విజర్లాండుకు తెలిపోవువార్తలు ఆగిపోయినాయి. కాని యీ తెలిపోవువార్తలు ఆగిపోవుటకు పూర్వము యీ క్రింది వార్త వచ్చెను. వారందరును రోమునగరంనుండి మరొక ఊరికి తీసికొనిపోయిరి. ఆ ప్రదేశపోయే మార్గములన్నియు కటాలుముల పహారాలో ఉంచబడినవి.

(శేష వివరము చూడుడు)

సర్వత్రా జర్మనులు వెనుకంజ వేస్తున్నారు

రష్యన్లు శత్రుతిరుగుదాడులను సాగనివ్వటంలేదు

ఆర్కిటిక్ ప్రాంతంలో తీవ్రపోరాటం

మాస్కో, జూలై 26:—

ఆదివారంరాత్రి సోవియట్ ప్రకటన:— రష్యనుసేనలు శత్రుప్రతిఘటనను తిరుగుదాడిని ఎదుర్కొంటూ 26 వ తేదిన 2½ మైళ్లు ముందుకు 5½ మైళ్లవరకూ విజృంభించారు. 30 పల్లెలను ఆక్రమించారు. బియల్ గరాక్ రంగంలో విమాన పర్యవేక్షణ, కొద్ది పోరాటం జరిగినవి. జోంబాపు ప్రాంతంలో ఇజయం దక్షిణంగానూ, యాకోవిలావ్ గ్రాడ్‌కు పైగృతిగాను విమానాలు నష్టి తిరిగను. 24 వ తేదిన అన్నిరంగాలలోనూ కలసి 64 శత్రువిమానాలను నాశనం చేసినవి. 56 శత్రువిమానాలను కూల్చివేసి.

జర్మనుశ్రేణుల భగ్నం

ఓరెల్‌కు ఉత్తరాన రష్యనుసేనలు భగ్నపరచెను. కుర్స్కరంగంలో పోరు తీవ్రతరిగెను. అని ప్యారిస్ రేడియో నిన్నరాత్రి చెప్పింది.

రాయిటర్సు ప్రత్యేకవిలేఖరి కథనం

మాస్కో, రాయిటర్ ప్రతినిధి పశ్చిమాంతరంగంలో ఓరెల్ ఉత్తరరంగంలో రష్యనులు గొప్పగల విమానబలాన్నంతా కుప్పించింది. అందువల్ల దక్షిణభాగంలో బలం తగ్గింది. పశ్చిమజర్మనులు వెనుకంజవేస్తున్నారని తాజా వార్త. వాలా జర్మనులు లొంగిపోతున్నారు. గత సాయంత్రం ఇట్లా సంభవించలేదు. వారియొక్క విమానాశ్రయాలు వెనుక వచ్చి జర్మను విమానచోదకులు తిరుగుచున్నారు. జర్మనుసేనల వ్యవహారం కలగాపులగంగా ఉంది. కొందరు డక్కా మక్కిలవలె బాగా నిలబడినవారు. కొందరు ఏమీ శరణ లేనివారైయున్నారు.

ఆర్కిటిక్ ప్రాంతాన పోరాటం

ఆర్కిటిక్ ప్రాంతాన ఫిన్నిషు సేనలను చొచ్చుకొని రష్యనులు తమ యుద్ధరని జర్మను వార్తాసంఘం చెబుతోంది. రష్యనులు తీవ్రమైన ఫిరంగిబలంతో వెళ్లి కేంద్రకొల్వ ప్రాంతాన 3 చోట్ల విజృంభించారు. కొన్ని చోట్ల ముందుకు వచ్చారు గాని ఇమర్కకు నష్టి జేయబడ్డారని ఫిన్నిషు ప్రకటన తెలుపుతోంది.

జర్మను తిరుగుదాడి

ఓరెల్ దిశగా రష్యన్ సేనలు విజృంభిస్తున్నాయి. ఓరెల్‌కు ఉత్తరాన శత్రువు తిరుగుదాడి చేస్తున్నాడు. ఆదే పనిగా ముందుకు రావ ప్రయత్నించి, చాలా ఆశీర్గలను, సైనికులను కోల్పోయి వాస్తు వెనక్కు పోవలసి వచ్చింది. ఓరెల్‌కు దూరాన రష్యనుసేనలు తమ దాడిని నాశిస్తూ బాల్కాగామాలను పట్టుకొన్నారు. 1600 శత్రుసేన దుమ్ముయి పోయింది. చాలమందిని దీనిలో పట్టుకున్నారు. ఓరెల్‌కు దక్షిణాన నిర్మ నాలిక్షేత్రం పట్టుట శత్రువుకై ఉత్తర శత్రు ఆక్రమిత ప్రాంతాలను మన సేనలు తిరిగి వైశిష్ట్యం చేసుకున్నారు.

ఫ్రెంచి కోస్తాపట్ల నౌకాయుద్ధం

ఒక శత్రునావ మునిగెను

లండను, జూలై 25:—

శనివార రేకులయందు కోస్తా రక్షణ నిమిత్త బాయులు వారిని ఫ్రెంచికోస్తాపట్ల కొన్ని శత్రువులతో యుద్ధంచేసి ఒక శత్రువుడిని ముంచెను. తమకు కలిగిన నష్టాలతో పాటుగా శత్రువులు తమ నావ లన్నిటిని ధ్వంసముగా చేయకొనెను. దాటికి నష్టమేమీ కలుగలేదు అని అడ్మిరాల్టీ ప్రకటన తెలిపెను.

జర్మను జనరలు హత్య

లండను, జూలై 25:—

స్యాలిసిలో ఇంకా జర్మను జనరలు కొంటాయ ఎక్కడోపోవుచుండగా గ్రీకువేర్పాటులు ఆతనిని చంపివేసినవి అడ్జీర్సు రేడియో బయలుదేరి తెలిపెను. జర్మనులపై యిట్టి కృత్యాలు యిటీవల గ్రీకులలో అధికమగుచున్నవని రేడియో ప్రసారకులు తెలిపెను.

జర్మనీకి ఫ్రెంచి కార్మికులు

లండను, జూలై 25:—

జర్మనీలో పనిచేయుటకై మరి కొందరు ఫ్రెంచికార్మికులు ఫ్రాన్సునుండి పిల్చుకొన్నారని జర్మనుల ఆధీనమునుండే ప్యారిస్ రేడియో యీ వార్త తెలిపెను. నీలి తరువాత జర్మనీకి యిప్పటికి ఫ్రెంచి కార్మికులను పోరదని ఎంచబడుచున్నట్లు ప్యారిస్ రేడియో చెప్పెను.

గాంధివల్ల ప్రభుత్వవైఖరి

భారతలెజిస్లేచర్లో ప్రశ్నలు

శత్రుదాడులలో మరణించినవారిసంఖ్య వివరాలు

న్యూఢిల్లీ, జూలై 26:—

ఇటీవలి భారత లెజిస్లేటివ్ సభ శిమ్లాలో సమావేశమయ్యెను.

ప్రశ్నోత్తరములు ముగుసిన తరువాత గాంధిగారు వ్రాసిన లేఖనొక్క ప్రతిని సభవారికి తెలుపవలయునని జస్టిస్ గారు ఒక ప్రశ్న నడిగిరి. ఈ లేఖను బహిరంగపరుచుటకు వీలులేదని హోంమెంబరుగారు ప్రత్యుత్తరమిచ్చిరి.

ఈ లేఖ మరెవ్వరికైనా చూపబడెనా అని ప్రశ్నింపప్రత్యేకముగ ఎవ్వరును చూపబడలేదని ప్రత్యుత్తర మిచ్చిరని తెలుపబడెను.

గాంధి గారిని కారాగృహంలో చూచుటకు అనుమతి ఇవ్వబడలేదని కోరుచు పిల్చిన్నగారు పంపినలేఖ దానికి ప్రభుత్వం ప్రత్యుత్తరం ప్రకటించవలెనని బ్రూంగారు కోరగ

కొద్దివారములలో ఇటలీ యుద్ధమునుండి తొలగిపోవును

స్టాక్‌హోల్మ్, జూలై 26:—

కొలనిజాగారులలో ఇటలీ యుద్ధమునుండి కొలగిపోవునని ఇటలీలో నున్న హిట్లరు బంధువు కలవాడును, రిజర్వర్థిగులు కెరింగిన జానను చెప్పుచున్నారు. ప్రపంచవారు కొంగిపోవుటకు ప్రయత్నము మార్షల్ బాడోగ్లియో యిచ్చిన ప్రకటనలో నున్నట్టి ఫాసిస్టులు కొందరు, మార్షల్ బడోగ్లియోగారు గావించిన ప్రొక్లమేషనులో ఒక విధముగా నున్నవనియు, ఇటాలియను సైనికులు నిరుత్సాహపడుచు నిస్పృహయనియు వీరు చెప్పుచున్నారు.

ఈ లేఖలను బహిరంగపరుచుట వీలు లేదని హోంమెంబరుగారు అన్నారు.

వలసరాయగారు:—ఈ విషయం గాంధిగారి కోర్కె ఆస్పృశ్యతనగ మీరు తరిగిపోవుటకు కారణమేమి? ఇటలీలో నిరసిని ఆంగ్లేయులు మూడు సంవత్సరములు పట్టువలె యుండుకు?

హోంమెంబరు:—గాంధిగారితో యితరులు బహుభాషణలు జరుపు అంగీకారమిచ్చి ప్రభుత్వమువారు గావించిన ప్రకటనలు గోరుకున్నట్లు చదువవలెనని కోరుచున్నాను.

శత్రు దాడులు

శత్రువులు సూర్యి ఏ. ఎస్. అయ్యంగారి ప్రశ్నలకు లు జీ ఫిన్నస్ సభ్యులు గారి ప్రత్యుత్తరం మిచ్చిరి:—

ఏప్రిలు 2 జూలై 26 వ తేదీలమధ్య బెంగాలు జిల్లాలోనున్న పైకర ప్రాముఖ్యతగల స్థలములపై 7 పర్యాయములు శత్రువులు దాడులు జరిపినవి. ఈ దాడులలో పారిశ్రామికప్రదేశంలో 110 మందికి గాయములు తగిలినవి. రెండో 28 మంది మరణించిరి. ఆ ప్రదేశములన్నవి అత్యల్పం.

పసిఫిక్కు యుద్ధరంగం

మిత్రపిమానవాదాలు విజృంభించినవి

లండను, జూలై 25:—

పైసిఫిక్ యుద్ధరంగంలో మిత్రపిమానవాదులు తమ విజృంభించినవి.

పైపు కొలంబియా నదిమీద ఉన్న యుద్ధరంగంలో మిత్రపిమానవాదులు కొలంబియా నదిమీద కొంగుపడ్డారు. ఈ జపాను ప్రదేశములపై బాంబులు వేసినవి.

ఇటీవలి తీరమునందు కొన్ని జపాను దళములు పోవుచుండెను. జపానువారు మిత్రపిమానవాదులు బాంబులు వేసినవి. ఒక కిలోమీటరు యుద్ధరంగం ధ్వంసమైనది. మరొక రెండు తీసుకువెళ్లెను.

న్యూగినియా లోయలోను ప్రదేశం మీద మిత్రపిమానవాదులు 60 టన్నుల బాంబులు వేసినవి. అందులో పేలుడు పదార్థాలు వాడబడినవి.

మార్షల్ దీవులలోను నిన్న జపాను పైన క్రొత్తగా దాడులు చేసినవి. బాంబులు వేయబడెను.

టిమాను దీవులలో 4 ప్రదేశాలమీద బాంబులు వేయబడెను.

కృతజ్ఞత

"వి. యెంకెరుమానాక్ చెట్టి దంపతులు, వారి వివాహ నందర్భమునందు, మిత్రులును, శ్రేయోభిలాషులును పంపిన అభినందన సందేశములకు, కానుకలకు, తమ కృతజ్ఞతను చూపుచు, ఒక్కొక్కరికి ప్రత్యేకముగా జవాబు వ్రాయలేనందుకు క్షమింప వేడుచున్నారు."

EDUCATIONAL

కర్నూలుజిల్లా, ఆళ్లగడ్డ, రైతులు

మిడిల్ స్కూలుకు ఒక డ్రాయింగు మాష్టారు, ఒక మెకానికల్ టీచరునిందు యింస్ట్రక్టరు కావలెను. స్కూలు రిజిస్ట్రారు దెంటుకు దరఖాస్తు పంపుకొనవచ్చును.

డాక్టరు సేవ

ఒంగోలు మునిసిపల్ హైస్కూలులో 8 మాసములపరకు ఒక సైన్సు యం. సి. ఎస్. ఫిజికల్ యింస్ట్రక్టరు కావలెను. వేతనము, రు 25-2/2-45 లు స్కేలుమీద రు 25/- లు యీ నెలాఖరులోపుగా దరఖాస్తు పెట్టుకొనవలెను.

(సంతకం) టి. గోపాలకృష్ణారావు, మునిసిపల్ కమీషనరు, ఒంగోలు.

వేలం నోటీసు

విజయనగరం యెస్టేటు యిలాకా విజయనగరం, ఎ. బి. తాలూకాలలోని యీ దిగువ నోటుకాబడిన గ్రామాధుల తా॥ బంజర్లు సాగుహక్కు నజరానాకి 30-7-43 తేదిని విజయనగరంకోటలో బహిరంగముగ వేలం వేయబడును.

1. సేరర్లవలస సర్వే 97/A1; 119/1B, 1-I యి 21-53.

2. కోర్లాంగ్రామం సర్వే 40/2A/2B; 111, 224/B, 274 యి 23-16.

3. నుపిణ్రిగ్రామం సర్వే 135/B, D, 165/2A యి 45-32.

4. పతివాడ సర్వే 2/B, 5/A,C, 207/B, 211 యి 48-13.

కావలయు భోగట్టాకు రాజా అమీనాగారికిగాని, ఎస్టేటు కలెక్టరువారికి గాని వ్రాయవలెను.

(సం.) కె. ఎస్. అనంత రామన్, ఐ. సి. యస్. ఎస్టేటు కలెక్టరు.

నోటీసులు

చిత్తూరు డి॥ ము॥ కోర్టులో
E. P. No. 861/42.
O. S. No. 351/1938.

వాది (డిక్రీహోల్డరు):- ఉప్పలపాటి మునిస్వామినాయుడు.

చిత్తూరు తాలూకా పెనుమూరు యిలాకా సామిరెడ్డిపల్లె మజరా శింగరయ్యగారి పల్లిలో యుండు పి. చంగయ్యరెడ్డి కుమార్లు, మునిసామిరెడ్డి (2-వ ప్రతివాది) పండురెడ్డి (4-వ ప్రతివాది) వీర్లకు (ప్రతివాదులు 2&4) పై నెంబరులో దావా అమలుహక్కు సొత్తులను కోర్టు ద్వారా వాని విక్రయమునకు తెచ్చి, సదరు విక్రయ ప్రకటన పరత్తులను నిర్ణయించుటకుగాను 10-8-43 తేదీ ఉదయం 11 ఘంటలకు వాయిదా వేయబడియున్నది.

టి. ఎన్. విజయరాఘవాచార్యులు, వాదివకీలు, చిత్తూరు, 23 7-43.

ఓరియంటల్ గవర్నమెంటు సెక్యూరిటీ లైఫ్ అస్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్.

చందనపల్లిలోని కె. జ్ఞానప్రకాశం గారి జీవితంపై వారిచేసిన పాలసీ నెంబరు 385720 పోయినదని తెలిసినందున యీ తేదీ లగాయతు ఒకమాసంలోపుగా యెవరు యెట్టి ఆక్షేపణలు దాఖలుచేయనివో పాలిసీకి పాలిసీ జారీ చేయబడును.

బొంబాయి 26-7-43 } హెచ్. ఎడ్విన్ జోన్సు, మేనేజరు.

అంట్లు, విత్తనములు

గ్యారంటీయైన ఇంగ్లీషు నుకియు [illegible] 30 రోజుల్లో రు. 4-8-0 తపాలాబిళ్లలు పంపి బొంబాయిలో సీడ్ కంపెనీ, [illegible], బొంబాయి.

మరణించినవారితో మాట్లాడుట

మృతులాంతిన వీరు బంధుమిత్రులతో మాట్లాడుదు మన్నను, వారి సహాయంతో మీకోరికలను నెరవేర్చుకొనండి. వివరాలు ఈదిలం బాబులు ఇంగ్లీషులో ALL INDIA SPIRITS BUREAU, P.B. 233, LAHORE. 1(2411)

గంటలపంచాంగం

స్వభాను సం॥ ఆషాఢ బ॥ ఏకాదశి 1943 సం॥ జూలై 27 మంగళవారం

మం॥ ఏ రా 3-20 లోపల తె 4-50 వర్జ్యం రా 8-25 ల 10-6 కు.

బ॥ ద్వాదశి జూలై 28 బుధవారం

బు॥ ద్వా తె 4-13 మృగ తె 6-24 వర్జ్యం ఉ 10-48 ల 12-29 కు.

ఆంధ్రపత్రిక

స్వభాను సం॥ ఆషాఢ బ॥ దశమి

సోమవారము

ముసులోనీ పదచ్యుతి

ముసులోనీ, ఇటలీప్రభుత్వప్రధాని పదవికి రాజీనామా నొసగె ననువార్త మిత్రదేశము లన్నిటియందును, ఆనందసంభ్రమముల గల్గించును. నేటి మహాసంగ్రామమునకు హిట్లరు ఎంత కారణమో ముసులోనీ గూడ అంత కారణము. వీ రుభయులను కలసియే ఐరోపా - ఆఫ్రికా ఖండములను జర్మను - ఇటాలియను సామ్రాజ్యములుగ పంచుకొనుటకు కుట్ర సల్పిరి. వీ రుభయులలోను ముసులోనీ కుండియే తానా రాజకీయపద్ధతులనేర్చుకొంటి నని హిట్లరు స్వీయచారిత్రమున వెల్లడించెను. సుందోపసుందులవలె వీ రుభయులును గలసి, దుర్బలరాష్ట్రములపై దౌర్జన్యముగ బడి ఆక్రమించుకొనుటకు ప్రారంభించిరి. హిట్లరు—ముసులోనీ లీ విధముగ నేకముగాని ఎడల, నాల్గుసంవత్సరములుగ ప్రపంచమీ దారుణ సంగ్రామమున కుగురియయ్యెడిది గాదు. అట్టి వీ రుభయులలో ముసులోనీయే ప్రప్రథమమున, నేడు పదచ్యుతుడై పతన మందవలసివచ్చెను.

ముసులోనికి ఇట్టిస్థితి పట్టునని మిత్రనాయకులనుకొనుచున్నదే. ఇటాలియను ప్రజలకు "శాంతి" గావలసియున్నచో, తమ నాయకులను మార్చుకొనవలసిన దని ఇటీవలనే మిత్రరాజ్యములు హెచ్చరించెను. ఇటాలియను ప్రజలకు అసలే సంగ్రామమునందుత్సాహము లేదు. అబిసీనియా, తూర్పు ఆఫ్రికా పోరాటములయందలి పరాజయముతోడనే వారికున్న ఆ మాత్రపు ఉత్సాహము గూడ చల్లారినది. అటుపిమ్మట లిబియా పరాజయములు ఇటాలియనులలో దగులు గల్గించినవి. ప్రాచీన రోమక సామ్రాజ్యమును పునరుద్ధరింపవలెనను ప్రగల్భములతో బయలుదేరిన ముసులోనీ, రెండువత్సరముల పోరాటములో, ఇదివరకున్న సముద్రాంతర సామ్రాజ్యమునుగూడ పూర్తిగ కోల్పోయెను. నేడు సిసిలీ పోరాటముతో, ఇటాలియను భూభాగమునకే సంగ్రామ జ్వాలల ప్రమాదము వ్యాపించుచున్నది. వీనిచే, ఇటాలియను ప్రజలకును సైన్యమునకును గూడ, నిస్పృహ వ్యాపించెను. సిసిలీయందు ఇటాలియను సేనలు, పోరాడకయే వేలకొలదిగ లొంగిపోవుటయే, ఇందుకు నిదర్శనము. మిత్రబలములు రేపు ఇటలీ నడిగడ్డయందు దిగినను ఇటలీ సేనల వైఖరి ఇంతకంటె భిన్నముగ నుండు నని తలంచుటకు వీలులేదు. మీరుమిక్కిలి, ఇటాలియను పట్టణములును, లక్షలకొలది ప్రజలును ఇంతకంటె భీకరమగు అగ్నిజ్వాలకు గురియై భస్మీపటలము గావలసి వచ్చును. అట్టి భీభత్సము నుండి ఇటలీని కాపాడవలె ననినయెడల, ముసులోనీ అధికారపరిత్యాగ మొనర్చి, ప్రభుత్వమును మరియొకరికి అప్పగించుటకంటె గత్యంతరము లేకపోయినది.

ముసులోనీ రాజీనామాకును మార్షలు బడాగ్లియో ప్రధాని పదవిని స్వీకరించుటకును అర్థమేమి? కినివలన ఇటలీలో సంగ్రామోత్సాహ మధికమగునా లేక మిత్రరాజ్యముల కిది సంధి ఆహ్వానమా అను ప్రశ్నలు ప్రతివారికిని గలుగుట సహజము. లోనీకంటె బడాగ్లియోపై సైనికదళముల కెక్కువ అభిమానము గలదను విషయము నిజమే. కాని ఈ మార్పు కేవలము సైనికసహకారమును సంపాదించుట కుద్దేశింపబడినదిగాదు. ఇది ఇటలీయును, ఇటాలియను ప్రజలును యుద్ధముచే విసిగిపోయి రనుటకు చిహ్నము. గౌరవప్రదమగు సంధిని వాంఛించుచుండి రనుటకు గుర్తు. బడాగ్లియో సేనాని అధికారమును స్వీకరించుచు "సంగ్రామ మికను సాగుచునే యుండు" నని యు, ఇటలీ ఇతరులకు గావించిన వాగ్దానములను త్రికరణశుద్ధిగనిలుపుకొనునని యు ప్రకటించి యుండెనను విషయముగూడ నిజమే. కాని అదే సమయమున, మిత్రమండలిదెబ్బలచే శిథిలమై పోయిన ఇటాలియను నగరముల గురించియు, తీవ్రాఘాతముల గురించియు హెచ్చరించెను. ఇంతకంటెను, భీకరమగు నష్టములనుండి ఇటలీని రక్షించవలెననిన యెడల, ఇటలీ సంగ్రామమునుండి వైదొలగి, మిత్రమండలితో సంధిచేసుకొనుటకంటె గత్యంతరము లేదు. కాని, తాను బంటరిగ ప్రత్యర్థులతో సంధి చేసుకొనన ని ఇటలీ జర్మనీతో ఒప్పందము గావించుకొనియున్నది. సిసిలీయందును, ఇటలీయందును గూడ, ప్రధానమగు ప్రదేశము లన్నిటియందును జర్మను సేనలు నిలచి కాపాడుచున్నవి. ఆ విధముగ ఇటలీ ఇంచుమించు జర్మనుసైనిక ఆక్రమణయందున్నది. గనుక, జర్మనీ అంగీకారములేకుండ, ఇటలీ వేరుగ సంధిప్రయత్నములు వలపెట్టుట కష్టసాధ్యము. కాని ఇటలీవిగాని ఇటాలియను సేనలగాని, జర్మనీపై సంగ్రామమునకు మిత్రరాజ్యములు వినియోగించుకొనని విధముగ, ఇటలీకి సంధిలభించుచో, జర్మనీ కూడ ఆక్షేపించు నని తలంచుటకు వీలులేదు.

ముసులోనీ రాజీనామా, జర్మనీ గూడ విజయవిశ్వాసమును చలింపజేయును. ముసులోనీ హిట్లరుతో సంప్రదించి వారము రోజులు కాలేదు. ముసులోనీ ఆసమయమున ఇటలీయొక్క క్లిష్టస్థితిని జర్మను సహాయము లేనిది, ఇటలీ నిలువజాలదను విషయమును గూడ వెల్లడించియే యుండవలెను. హిట్లరు తగు సహాయమును వాగ్దానమొనర్చియున్నచో, ముసులోనీ ఇపుడు రాజీనామా నొసగవలసి వచ్చియుండదు. తాము సహాయమొనర్చజాలనపుడు, ఇటలీ విడిపడి, జర్మనీకి ప్రతికూలము గాఖి సంధిని గావించుకొనుచో హిట్లరైనను ఆక్షేపింపజాలడు. ఆక్షేపించినను ప్రజయోనముండదు. ముసులోనీ పతనము ఇటలీ సంబంధించి నంతవరకు హిట్లరుకు గూడ పతనమే. అక్షరాజ్యముల రెంటిలో ఇటలీ కూలిపోయినపిమ్మట, జర్మనీ ఎక్కువకాలము నిలచుట దుస్సాధ్యము.

జి. యు. సి. ఎస్. అధ్యక్షులు

మద్రాసు, జూలై 24:—

డ్రిల్లేను అర్బను కో ఆపరేటివు సొసయిటీ అధ్యక్షులుగ ఆర్. కృష్ణమూర్తి అయ్యరుగారు నిన్నను డైరక్టరుల సభయందు ఎన్నుకొనబడిరి.

చేమగ్గాలను మినహాయించాలి

కంట్రోలు ఆర్డరుగూర్చి విన్నపం

కైజవాడ, జులయి 25:—

అ. భా. చేనేత పనివాండ్ర సంఘాధ్యక్షులగు టి. శ్రీకంఠంగారు, ఇండియా ప్రభుత్వ కార్యదర్శికి ఒక విన్నపం పంపిరి:—

నూలువస్త్రాల కంట్రోలు ఆర్డరునుండి చేమగ్గాలవస్త్రాలను మినహాయించాలనికోరిరి. పూర్తిగ మినహాయించుటకు వీలులేనపుడు, నేత పనివాండ్ర సహకార సంఘాలను యెక్కువచేసి, అన్ని రాష్ట్రాలలోను నేతగాండ్రను యీసంఘాలలో చేర్చించి, మదరాసు ప్రభుత్వం చేసినట్లు వారిచేత చవుకవస్త్రాలు నేయించవ గోరిరి.

మధుర వర్తకుల సభ

మధుర, జూలై 25:—

మధుర, రామ్నాడు, టిన్నవెల్లి జిల్లాల వస్త్రాల వర్తకులు సుమారు 500 మంది సమావేశమయి, నూలు వస్త్రాలకంట్రోలు ఆర్డరు లోపభూయిష్టంగా నుందనియు, వానిని వివిధవర్తక వాణిజ్యసంఘముల సూచనల ప్రకారం సవరించాలనియు కోరుచు తీర్మానించిరి. ఎస్. కె. సుందరం అయ్యరుగారి అధ్యక్షతను ఒక ఉపసంఘం నియమించి, యిందువిషయమున వర్తకులకు నష్టంరాకుండా చేయవలసిన కృషియంతా చేయగోరిరి.

ధాన్యం కొరకు ఇండ్లుదూరుట

బళ్ళారి సంఘటనలగూర్చి ఆంధ్ర వాణిజ్యసంఘం విన్నపం

మదరాసు, జూలై 26:—

ఆంధ్ర వాణిజ్యసంఘ కార్యదర్శిగారు, బళ్లారి కలక్టరుకి లేఖ వ్రాయుచు, ఆ జిల్లాలో పోలీసు ఉద్యోగులు రిజెన్యూ ఉద్యోగులు ప్రైవేటు ఇండ్లలోదూరి ప్రజలు ధాన్యం దాచుకుంటున్నారనే నెపంమీద అధికారులు ధాన్యాలు తీసుకపోతున్నారని తమ సంఘానికి వార్త వచ్చిందనియు, యిట్టి జులుం సబబు కాదనియు ప్రజలలో అశాంతి కలుగునని యు హెచ్చరించిరి. ఎవరింట ఎంతసరకు బియ్యము, రాగులు మున్నగునవి వుండుట న్యాయమో, ఎంతకు మించితే దాచుకోవడం అనుకో అధికారులు పరిమితి నిర్ణయించిన బాగుండునని. ఉద్యోగులు మర్యాద తప్పకుండ ప్రవర్తించునట్లు చేయగోరిరి.

భారత స్వరాజ్యపార్టీ కౌన్సిలు సభ

కైజవాడ, జూలై 25:—

భారత స్వరాజ్యపార్టీ మళ్లీ సరిగా పనిచేయడానికి తగినయేర్పాటులను వెంటనే చేయవలె నని ఆంధ్రస్వరాజ్యపార్టీ అధ్యక్షుడు నుమ్మడిదల వేంకటసుబ్బారావుగారు భారతస్వరాజ్యపార్టీ ప్రధాన కార్యదర్శియైన డాక్టరు బిధానచంద్రరాయ్ గారికి వ్రాశారు. ఈ పార్టి కౌన్సిలుసభ ముందుగా జరగవలెనని రాయిగారు వ్రాశారు త్వరలోనే యీ కౌన్సిలుసభను జరపడమునకరించి బూర్బాభాయి దేశాయి, కే. ఎం. మున్షీగారు మొదలైనవారికి సుబ్బారావుగారు వ్రాశారు.

చిమూరుకు ఆనేగారి ప్రయాణము

వార్ధా, జూలై 26:—

సింహళంలో యిండియాదొరతనంవారి ప్రతినిధిగా నియమింపబడిన ఎం. ఎస్. ఆనీగారు రేపు చిమూరుచేరుతారు. వీరు ఆగస్టు నెల 15 వ తేదీలోగా సింహళంచేరి అధికారమును స్వీకరిస్తారు.

ఆచార్య భిన్సాలీగారు రేపటరకే చిమూరు వచ్చారు. ఈ గ్రామంలో పారిశుధ్యాభివృద్ధినిమిత్తం చాలావరకు శ్రద్ధగా పనిచేస్తున్నారు. గ్రామస్తులకు నూనెవడకడమును నేర్పేందుకు వకపాఠశాలను యేర్పరిచారు.

మద్రాసు కార్పొరేషను యునైటెడ్ లేబరర్ల యూనియను

మదరాసు, జూలై 25:—

మద్రాసు కార్పొరేషన్ లేబరర్ల జనరలుబాడీ సమావేశములో "మద్రాసుకార్పొరేషన్ వర్కర్లయూనియన్, మద్రాసు కార్పొరేషన్ లేబరర్ల యూనియన్" లను మద్రాసు కార్పొరేషన్ యునైటెడ్ లేబరుయూనియన్ లోనికి చేర్చుకొనుటకు ఏకగ్రీవముగా తీర్మానించిరి.

మద్రాసు కార్పొరేషన్ యునైటెడ్ లేబరుయూనియన్‌కు యం. కె. రెడ్డి వారి ప్రెసిడెంటుగాను, ఆర్. అప్పారావు, కోశాధికారి, ఉపాధ్యక్షులుగాను, తట్టా వెంకటరాఘవాచార్యులు ప్రధాన కార్యదర్శిగాను యెన్నుకోబడిరి. గవర్నరుగారికి సంఘంపక్షమున సర్ విజయరాఘవాచారి ఆందజేసిన మెమోరాండమును సభవారు ఏకగ్రీవముగా ఆమోదించిరి.

ముసోలినీ పదభ్రష్టత

(1-వ పేజి తరువాయి)

స్థితిగతులవల్ల సంపూర్ణముగా లాభపడుటకు గాను, సిసిలీ యుద్ధము యిప్పటికంటె యెక్కువ దీక్షతో సాగింపబడును. పేదరికముగా లొంగిపోవలెనని మిత్రదేశములవారు నిర్ణయించు పరతును ఇటాలియను లంగీకరించువరకు యుద్ధము ఆపుచేయబడదు.

బడాగ్లియోతో జర్మనుల రాయబారములు

స్టాక్‌హోం, జూలై 25:—

ఫీల్డుమార్షల్ కెసెల్‌రింగ్, జర్మను రాయబారి మాక్సిమిలియన్ గారలు రోములో మార్షల్ బడాగ్లియోతో రాయబారములు జరుపుచున్నారని, రోము రేడియో ప్రకటించిన వార్తను స్వెన్‌స్కా డాగ్ బ్లాడెట్ పత్రిక ఉల్లేఖించుచున్నది.

ఇటలీయందలి జపానీస్ రాయబారికి రుసులోనీ దర్శన మిచ్చెనని జర్మన్ ఓవర్‌సీస్ రేడియో నేటి ఉదయము తెలిపెను రోముకు, స్టాక్‌హోముకు టెలిఫోను సంబంధములు తెగిపోయినవి.

ఫాసిస్టు పరిపాలన అంతమగునను సూచన

అటావా, జూలై 25:—

ఫాసిస్టుపరిపాలన అంతమగుటకు ముసులోనీ రాజీనామా ఉపక్రమణిక యని నేటి వార్త కెనడా ప్రధాని మెకెంజీగారు చెప్పిరి.

అమెరికాలో అభిప్రాయములు

ఇటలీలోని రాజకీయవ్యవహారములు చాలా విషమించుచున్నవని అమెరికా ప్రభుత్వానికి యిదివరకే తెలియును. కాని, ఆ విషయమై అధికారరీత్యా ఇంతవరకు ప్రకటింపబడలేదు. అమెరికా ప్రభుత్వమువారు ఇటలీ ప్రభుత్వపరిస్థితులను పరిశీలిస్తున్నారు. ఇటలీవ్యవహారాలు బాగా తెలిసిన ప్రతినిధులు రప్పించి ఆలోచిస్తున్నారు.

ముసులోనీ రాజీనామా జర్మనుప్రజలకు చాలానిరుత్సాహం కలుగజేస్తుంది. అక్షరాజ్యకూటం విచ్ఛిన్నమగుచున్నదనుటకిది మొదటి సూచనయైయున్నది. ముసులోనీ అధికారపరిత్యాగంవల్ల కలిగిన నూతనపరిస్థితులవల్ల యుద్ధగతిలో ఏవిధముగా మార్పు కలుగవలెనో అమెరికాప్రభుత్వమున్నూ రూజ్‌వెల్టున్నూ యీవరకే ఆలోచించి నిర్ణయించవం ప్రారంభించారు.

ఇటలీరాజు ఇకముందు ఏంచేస్తాడు?

ఒక అమెరికను సైనికవ్యవహారప్రముఖుడు రూటరువారికి లేఖరితో ఇట్లు చెప్పెను:—

ఇటలీలో జరిగిన యీ గొప్ప మార్పువల్ల ఇటలీతత్వం మారినట్లుగా కన్పిస్తోంది. ముసులోనీ అవలంబించిన వ్యవహార ధోరణి నే ఇటలీ రాజుకూడా ఇకముందు కూడా అనుసరిస్తాడని తోచుటలేదు. ప్రజలనందరిని ఇంకా స్వదేశరక్షణకై యుద్ధం చేయవలసిందిగా కోరునని ఊహించుటకు అవకాశాలేదు. ఈ యుద్ధంతో ఇక ప్రసక్తిలేదని ఇటలీ తొలగిపోవుటకు ఇది నాందీ ప్రస్తావనగా కన్పిస్తోంది. నేడు ఇటలీలో జర్మను సేన విశేషంగాలేదు. ఇటలీలో ముసులోనీ అధికారం తొలగిపోయింది గనుక ఫాసిస్టు పక్షం ప్రాబల్యం దుర్బలమైనది గనుక, జర్మనీతో నిమిత్తం లేకుండా, ఇటలీ దేశం ప్రత్యేకంగా సంధి చేసుకోవలెనంటే, మిత్రమండలితో సంధి చేసికోవచ్చును.

జర్మనీ-ఇటలీ వ్యవహారసంబంధములలో మార్పులు కలుగును

స్టాక్‌హోం, జూలై 25:—

స్టాక్‌హోంలోని సోషల్ డెమోక్రాటిక్ అను పత్రికకు బర్లిను విలేఖరి యిట్లు వ్రాసెను:—

ముసులోనీ రాజీనామా యిచ్చుట బర్లిను అధికారులకు వింత వార్తగాలేదు. అందువల్ల ఇటలీకి జర్మనీకి ఉండే రాజకీయ వ్యవహార సంబంధములలో కొన్ని కొత్తమార్పులు జరుగనున్నవి. జర్మను ప్రభుత్వాధికారవర్గమును యీ విలేఖరి యీవిషయమై ప్రశ్నింపగా, "నేమియు చెప్పజాలను" అని జర్మను ప్రభుత్వ కార్యాలయమువారు బదులు చెప్పిరి. ముసులోనీ హిట్లరు సమావేశములలో ఉభయుల మధ్య వ్యవహారం కొంత అసంతృప్తికరంగా పరిణమించింది. అందువల్లనే ముసులోనీ రాజీనామా యివ్వవలసి వచ్చినదనియుండవచ్చును. ఇటలీకి జర్మనీకి మధ్య ఏర్పడిన అక్షరాజ్యకూటం అనేది హిట్లరుకు ముసులోనీకి మధ్యఏర్పడిన సాంతమైత్రికి ఫలితంగా ఏర్పడింది. కనుక ముసులోనీ అధికారపదవిలో నుండిపోతే ఇటలీకి, జర్మనీకి మధ్యవుండే సంబంధం సారిపోవును. ఇటాలియను సైనికవర్గమునకు మార్షలు బడాగ్లియో చాలా యిష్టుడని బర్లిను లోని ఇటాలియను ప్రముఖులు చెప్పుచున్నారు.

సీనారు బడాగ్లియో జీవిత సంగ్రహం

ముసులోనీ స్థానేనవచ్చిన సీనియరు మార్షలుఫీల్డరు బడోగ్లియోకు 73 సంవత్సరములు. ఇటాలియనుసైన్యాధికారి. ఇటలీలో ఫాసిస్టుపక్షము ఏర్పాటుచేయబడినవాటి నండియు ఇతడు ముసులోనీకి ప్రతిపక్షిగానే ఉంటున్నాడు. ఇతడు 1917 సం॥ నుండియు ఇటలీరాజైన విక్టరు ఎమ్మాన్యుయలుకు చాలా ఆప్తమిత్రుడుగా ఉంటున్నాడు.

1922 సంలో ముసులోనీ రోమునగరంలో ప్రవేశించి అధికారపీఠమును ఆక్రమించినప్పుడు నల్లచొక్కాల సైన్యంతో బడాగ్లియో అప్పుడు పెంటపోలేదు. "నాకు 3 పటాలములు ఇస్తే యీ మూకనంతా చెల్లాచెదరుచేస్తానని అప్పుడు రాజుతో బడాగ్లియో అన్నాడట. కాని రాజుగారికి రక్తపాతం జరగడం ఇష్టం లేకపోయింది. అందువల్ల ఆనాడు అధికారపీఠం ముసులోనీ ఆక్రమించాడు.

కొంతకాలం బ్రేజిలులో ఇతడు ఇటాలియను రాయబారిగా ఉన్నాడు. అతడు 1928 సంలో లిబియాకు గవర్నరుగా నియమింపబడెను. 1933 సం॥ వరకు అక్కడ గవర్నరుగా పనిచేశాడు. అబిసీనియా యుద్ధంలో మార్షల్ డిబోనో అతని ఇటాలియను సేనాని చురుకుగా యుద్ధం సాగించనందున అతనిస్థానే బడోగ్లియో సేనాధిపత్యంవహించి అబిసీనియా ప్రజలమీద విషవాయువులను (ఆవాలగ్యాసు) ప్రయోగించి 3 మాసాలలో అడిస్ అబాబా నగరంలోకి ప్రవేశించాడు. అప్పుడు ఇతడ్ని అబిసీనియా గవర్నరుగా నియమించారు. 1936 సంలో ఆ పదవికి రాజీనామాయిచ్చి తిరిగి ఇటలీకి వచ్చాడు. 1937 సంలో ఇతను జర్మనీకి పంపబడెను. అచట జర్మను సేనలతో కొన్ని సమాలోచనలు చేసాడు 1937 సంలో ట్యూనిస్‌లో ఫ్రెంచిసేనలు హెచ్చింపబడి నందున ప్రక్కన నున్న లిబియాలో కూడా ఇటాలియను సేనలు హెచ్చింపబడెను. తత్కొత్తసేనలను తనిఖీ చేయుటకై బడాగ్లియోగారు లిబియాకు పంపబడిరి. అప్పటికి బడాగ్లియోకు 68 సంలు వయస్సు. పించను పుచ్చుకోవలసిన నాడే. కాని, అతనిని సేనాధిపతి పదవిలో ఇంకా కొంతకాలం ఉండవలెనని 1939 సంలో ముసులోనీ ఉంచెను. ఇటలీసైనిక శాఖాధిపతిగా ఉంచెను. 1940 సంలో జర్మనీతో ఇటలీచేరి యుద్ధంలోకి దిగినప్పుడు బడోగ్లియోగారు ఇటలీ సైన్యాలకు సర్వసేనానిగా నియమింపబడెను.

అబిసీనియా యుద్ధానంతరంవరకు బడోగ్లియోగారు ఫాసిస్టు పార్టీలో మెంబరు కాలేకోరారు.

జర్మనీచే ఫ్రాన్సు ఓడింపబడిన పిమ్మట ఫ్రాన్సుకు ఇటలీకి మధ్య రాసుకొనబడిన యుద్ధవిరామ పత్రపు షరతులను నిర్ణయించుటకు బడాగ్లియోగారు ఇటాలియను ప్రభుత్వ ప్రతినిధిగా నియమింపబడిరి. కాని వారంరోజులు కాగానే ఆ పదవిని వారే వదలుకొని ఇటలీకి తిరిగివచ్చిరి. గ్రీసుమీద ఇటలీ దండెత్తడం బడాగ్లియోకుయెంతే మాత్రం ఇష్టంలేదు. 9-12-40 నే ముసులోనీ ప్రభుత్వాధికారవర్గంతో తనకు సంబంధం అక్కరలేదని బడాగ్లియో పలుకొన్నాడు. ఉత్తరాఫ్రికాలో అక్షసేనలకు అపజయ పరంపరలు కలుగుచున్నప్పుడు ముస్సులోనీతో బడాగ్లియో వివాదములు సాగించుచుండెనని అంటారు.

ఏరోజున ముసులోనీ ప్రభుత్వాధికారపీఠమును వశపరచుకొనుటకై తిరుగుబాటు సాగించెనో ఆనాటినుండియు ఇటలీరాజుకు ఇతడు మిత్రుడై యుండెను. అందువల్ల అవసరమైనప్పుడు ఇతనిని ఉపయోగించుకొనుటకు రాజు సిద్ధంగానే ఉంటూడిని ఇతర తటస్థరాజ్యాలవారికి తెలియును.

ముసులోనీ జీవిత విశేషాలు

రోము నగరంలోని ఇటాలియను ప్రభుత్వ సేనాధిపత్యమును ఇతడు 28-10-22 తేదీని ఆక్రమించాడు. కాని ఆనాడు తన నల్లచొక్కాల పటాలం రోమునగరంలో ముందుగ ప్రవేశించిన తర్వాత మరునాడు ఇతడు రైలుమీద రోము నగరంలోకి వచ్చాడు.

అంతకుపూర్వం చాలాకాలం ముస్సులోనీ దేశబహిష్కృతుడై అజ్ఞాతవాసంలో ఉన్నాడు. అతనికి సామ్యవాదసిద్ధాంతాలు కొన్ని ఉన్నాయి. అందువల్ల జైలానికి 'మూరమై పోయినాడు. "ఆవంతి" అనే పత్రికను కొన్నాళ్లు నిర్వహించాడు. 1914 లో గత ఐరోపాసంగ్రామం ప్రారంభమైనప్పుడు అతడు ఇటాలియను సైన్యంలో చేరాడు. హిట్లరుమాదిరిగా సామాన్యసిపాయి పని చేశాడు. ఆనాటి ఐరోపాయుద్ధం పూర్తి అయిన 4 మాసాలకు ఇతడు మిలాను నగరంలో 40 మంది మెంబర్లతో ఫాసియోడికాంబాటిమెంటో అనే సంఘాన్ని ఏర్పాటుచేశాడు. 1914 సంలో ఇటలీ శాసనసభలో యీ పార్టీకి 33 సభ్యత్వస్థానములు లభించాయి. చాలా ఫ్యాక్టరీలో సమ్మెలు జరిగాయి. నేపిల్సునగరంలో ఈ పార్టీవారు సభచేసి 40 వేలమంది నల్లచొక్కాలవారు రోమునగరంలో ప్రవేశించారు. ముసులోనీ వారికి నాయకుడై తానే ప్రభుత్వాధిపతినని అధికారం స్వీకరించాడు.

1914 సంలో ఫాసిస్టులు బియాంకోయో మాటియోటీ అనే ప్రముఖుణ్ని హత్యచేసారు. అప్పుడు ఇటాలియను శాసనసభలోని ప్రభుత్వ ప్రతికూల పక్షమువారు ఏకముఖులుగా సభలోనుంచి లేచి వెళ్లిపోయినారు. 1925 సంలో ముసులోని సర్వస్వతంత్రాధికారములను వహించి నిరంకుశినియంతయయ్యెను.

బట్టల కంట్రోలు ఆర్డరు

చేమగ్గం బట్టకు ఖద్దరుకూడ వర్తించును

నిమ్మజోలు, జూలై 21:—

కేన్నరాష్ట్రి చేనేత పారిశ్రామికులసంఘ సాధారణ కార్యదర్శి ఇట్లు వ్రాయుచున్నారు:—

కంట్రోలు ఆర్డరు వ్యాప్తిగూర్చి బొంబాయిలో వున్న టెక్సుటైలు కమీషనరుగారికి వ్రాయగా, వారీదినుక సమాధానము పంపియున్నారు.

"1943 ప్రతిబట్టలు, నూలు కంట్రోలు ఆర్డరు అన్ని ప్రతిబట్టలకు, నూలుకు వర్తించును గావున, చేనేత వస్త్రములకు, ఖద్దరుకు కూడ వర్తించును. ఆర్డరుకు సంబంధించిన అన్ని రిటరన్‌లు, చేనేత వస్త్రములు, ఖద్దరు వ్యాపారులు ఆయాఅధికారులకు పంపవలెను." (స్వ. వి.)

మద్రాసు హైకోర్టు :

ప్లీడరు సనదురద్దుచేశారు

—(:)—

భా. ర. ని. క్రింద శిక్ష ఫలితం

(ప్రధానన్యాయమూర్తి న్యా॥ లక్ష్మణరావు, న్యా॥ హాపెల్)

చెన్నపురి, జూలై 26:—

లీగలు ప్రాక్టిషనర్ల యాక్టుక్రింద కాలికటు ప్లీడరు శ్రీ కె. పి. వేలాయుధమీనన్ సనదును న్యాయమూర్తులు రద్దుచేయుచూ అతనిపేరును న్యాయవాదుల పట్టీనుంచి తొలగించవలసినదిగ ఉత్తర్వుచేసిరి.

మలబారు జిల్లా మేజస్ట్రేటు ఉత్తర్వుల్లంఘిస్తూ సదరు ప్లీడరు 12-8-42 తేదీన జిల్లా మేజస్ట్రేటు కార్యాలయమునకు కాంగ్రెసు జెండా చేతబట్టుకొని వచ్చి ఉపన్యసించ ప్రయత్నించెనను నేరమునకు సబ్‌డివిజనల్ మేజస్ట్రేటు భా. ర. ని. క్రింద రెండేండ్లు కఠినశిక్షను విధించెను. ఆ విధముగ వృత్తిలో గుర్తుపడత చూపెనని న్యాయమూర్తులు సనదును రద్దుచేసిరి.

సిపాయిల బిడ్డలకు విద్యాసౌకర్యములు

బ్రిటిషుఆర్మీ చట్టంప్రకారం సైన్యంలో చేర్చుకొనబడి యుద్ధరంగాలకు పోవలసిన పౌలీసులవారి బిడ్డలకు భార్యలకు అన్నదమ్ములు అక్కచెల్లెండ్రు వారివాత్రయించుకొనియున్నచో వారికిని పేదవారయినచో యీదిగువ విద్యాసౌకర్యములను ప్రభుత్వం వారొసంగిరి:—

(1) విద్యాసంస్థలన్నింటియందు జీతాలు పుచ్చుకోకుండ చదువు చెప్పుట.

(2) పుస్తకాలు కొనుక్కొనుటకు సంవత్సరానికి ప్రతి ఒక బిడ్డకు ప్రాథమిక పాఠశాలలో 5 రూపాయలు, సెకండరీస్కూల్సులో 6 ఫారంవరకు 10 రూపాయలు, 6 ఫారం వరకు 20, కాలేజీలలో ఇంటరు 40, డిగ్రీపరీక్షలకు 50, వృత్తి విద్యాలయములందు పుస్తకాలకయ్యే ఖర్చుంతాను.

బంగారు వెండి ధరలు

చెన్నపురి, జూలై 26:— 1-0 నం

సదరను 1-కి	(టోకు ధర)	51-8-0
సదరను 1-కి	(చిల్లర ధర)	51-12-0
పెట్లా బంగారు	(తులం)	70-12-0
గోల్డు నూసా తులము 1-కి		69-12-0
సీమవెండి తులము 100-కి	(రెడి)	109-0-0
వెండి తులం	1-కి	1-0-9

ఇటలీలో ఫాసిస్టుప్రతికూలుల ఊరేగింపులు

న్యూయార్కు, జూలై 26:—

ఫాసిజం తుదముట్టినదనే ఉత్సాహంతో ఇటలీలోని అనేక ప్రాంతాలలో చాలామంది ఊరేగింపులను జరుపుచున్నారు.

ఇటీవల జరిగిన హిట్లరు ముసులోనీ సమావేశంలో హిట్లరు కొన

రాయలసీమ నగరాలలో రేషనింగు

అనంతపురంలో రేషనింగు

ధర్మవరంలో లెక్కలు పూర్తియైనది

(మా విశేషకులవద్దనుండి)

అనంతపురం, జూలై 23:—

అనంతపురంలో రేషనింగు అమలుపరచు విషయమై 20 వ తేదీన కలెక్టరుగారి కర్నూలలో అసిస్టెంటుగారి అధ్యక్షతను జరిగిన సమావేశములో తీర్మానించిరి గాని రేషనింగు తేదీ ఇంకనూ నిర్ధారణగా నిర్ణయింపనట్లు లేదు. అవసరమైనచో అమలుజరుపుటకు కావలసిన లెక్కలు వారమంతయు సేకరించి యుంచబడినవి. ధాన్యపునిలువలు కావలసిన న్ని సమకూర్చుకొని పద్ధతి సక్రమముగా జరుపనని దృఢముగ నమ్మకము గల్గువరకు రేషనింగు ప్రారంభించుటకు అధికారులు యోచించుచున్నారు.

కోఆపరేటివ్ స్టోర్సువారు మాత్రం తమ సొసైటి సభ్యులకును, తలకు నాలుగణాల వంతున రుసుము చెల్లించిన సభ్యేతరులకును పాసుబుక్కులు అచ్చొత్తుచున్నారు. ఆ పుస్తకములలో కుటుంబములోని నిన్నా పెద్ద జన సంఖ్య నమోదుచేసి వారికి వారవారమునకు అవసరమును బట్టియు గుర్తించి ఇచ్చుచున్నారు. వారము క్రిందటివరకు హోల్ సేలువారికి సరకు దిగవంతున స్టోర్సువారు బియ్యము అమ్ముచుండలేదుగాని ఈ వారములో బియ్యము వచ్చియుండుటచే పుస్తకములు పొందినవారికే సులభముగా బియ్యము కొరకినవి. అవి లేనివారికి పబ్లిక్ పర్వెంట్సు సొసైటీలో ప్రతిదినమును బియ్యము అమ్మబడుచున్నవి. (స్వ. వి.)

ధర్మవరంలో

ధర్మవరం, జూలై 23:— 18-7-43 వ తేదీనుండి రేషనింగు ఏర్పాటు చేయుటకై సెన్సస్సుతీయుట ప్రారంభింపబడి నిన్నటితో ముగిసెను. నిన్న అనంతపురంనిజాను డిప్యూటి కలెక్టరు రిచ్చటికి వచ్చి కష్టజీవులలో పెద్దవారికి దినమునకు ¾ శేరు, పిల్లలకు ½ శేరు, తదితరులకు పెద్దవారికి ½ శేరు, పిల్లలకు 1¼ పావు బియ్యము, నీయవచ్చునని సూచించినట్లు తెలిసినది. ఇంతవఱకు గ్రామస్థులిచ్చిన ధాన్యపునిలువ లెక్కల ప్రకారము ఆ కుటుంబములకు 6 నెలలకు కావలసినంత ధాన్యముకంటె హెచ్చుగా నుండిన అది అదనము ధాన్యముగా నుంచునట్లు గూడ లెక్కలు సూర్చుచేయబడెను. రేషనింగు అమలులో పెట్టుటకు మద్రాసు నుండి యుత్తరువులకొఱకై వేచియున్నామనియు ఉత్తరువు వచ్చినవెంటనే రేషనింగు జరుపబడుననియు తెలిసినది.

హిందూపురంలో రేషనింగు

హిందూపురము, జూలై 24:—

ఈనెల 19 వ తేదీన ఈ పురమునగల ఆహారధాన్యముల స్టాకును బయటికి తీయుట కును, హిందూపురము మునిసిపాలిటీలో రేషనింగు అమలుజరుపుటకును స్థానిక తహసీలుదారుగారు పురమునగల ముఖ్య అధికారులకును, గ్రామముల అధికారులకును నోటీసు ద్వారా తెలియజేసారు.

గౌరవమయిన కుటుంబములవారికిని మరియు తాలూకాఫీసువద్దకు వెళ్ళి బియ్యాన్ని కొనను సాధ్యపడనివారికిని రేషను కార్డులు ఇవ్వబడుననియు మరియు ప్రతి కుటుంబమును తమకు వలసిన దానికంటే కొని ఎక్కువ నిలువచేసుకొనుటను నిషేధిస్తూ, 12 సం॥ల తక్కువవారికి దినమునకు ¾ శేరు వంతునను, అంతకు పైబడినవారికి ½ శేరు వంతునను బియ్యం సప్లయిచేయబడుననియు తెలిపినారు.

కడపలో రేషనింగు

జూలై 24:—నిన్నటిదినము బాలికల గ్రేయినింగు పాఠశాల భవనములో కడప రెవిన్యూ డివిజన్ ఆఫీసరుగారైన శ్రీ వంకటస్వామి నాయుడుగారి అధ్యక్షతక్రింద కూడిన బహిరంగసభలో కడప రేషనింగు కమిటీ కార్యదర్శిగారైన శ్రీ ఎస్. కృష్ణ స్వామి, బార్ ఎట్ లా గారు కడపలో రాబోవునెల ప్రారంభమునుండి బియ్యము రేషనింగు చేయబడుననియు, 15 సం॥లోగలవారికి 1/8 మద్రాసుపడియు 15 సం॥పై ఉండుగలవారికి ¼ పడియు బియ్యము ఒసగబడుననియు, ప్రజలెల్లరు సహకారభావముతో ఈ రేషనింగుస్కీమును జయప్రదముగా కొనసాగింపవలెనని కోరిరి. కొందరు ప్రజలు ఒకమనిషికి ¼ పడి బియ్యముబక్కదినమునకు చాలదని తెలుపగ శ్రీ కృష్ణస్వామిగారు ప్రత్యుత్తరమొసగుచూ ¼ పడి బాత్కాలికముగా ఏర్పాటుచేయబడినదనియు, బియ్యము ఎక్కువగా లభించినచో ఒక్కొక్కవ్యక్తికి 1/2 పడి బియ్యము ఒక్కొక్కదినమునకు ఇచ్చుటకు ప్రయత్నించెదమనియు బదులుచెప్పిరి. (స్వ. వి.)

చవుకబట్టల ఉత్పత్తి

విశాఖపట్నం జిల్లా అధికారి ప్రకటన

విజయనగరం, జూలై 24:—

విశాఖపట్నం జిల్లాలో చవుకబట్టల ఉత్పత్తివివరాలగూర్చి జిల్లాసూపరు వైజింగు ఆఫీసరు శ్రీ పి. వెంకటస్వామి నాయుడుగారిని మా ప్రతినిధి అడుగగా ఈ క్రింది విధముగ చెప్పిరి.

"ఈజిల్లాలోని అన్ని ప్రాథమిక సహకార సంఘములకు చవుకబట్టల ఉత్పత్తి క్రమశిక్షణ అందజేయబడెను.

విజయనగరం కేంద్రము చాలా చురుకుగా 200 చేమన్నగులతో పనిప్రారంభించెను. ఇప్పటికి 8184 గజముల వస్త్రములు తయారు కాబడెను. చేనేతవారికి 20, 40 నెంబర్లుగల నూలు వస్త్రములకు కొన్ని రకములలో రోజు 1 కి 0-4-0 నుండి 0-6-0 వరకు కూలి ఇదివరకుకన్న హెచ్చు మిగులుచున్నది. నెల 1 కి మనిషి 1 కి 175 నుండి 300 గజములవరకు నేసిన నేత సభ్యునకు రు 41-నుండి 71- ల వరకు బోనసు ఇవ్వబడుచున్నది. ఈ కేంద్రములో గంజిడు, కొన్నవల్స, కుమిలి, మొయిద, కెళ్ల, కొత్తవల్స, జామి మున్నగు చుట్టుప్రక్కల గ్రామములవారుకూడ పనిచేయుచున్నారు

ఇందుకు స్థానిక చేనేతపారిశ్రామిక వాయంపులు చాల సాయపడుచు ఈఉద్యమము నడుపుచున్నారు. స్థానిక రాష్ట్ర సహకార డిపోలలో "చవుకబట్ట" అమ్మబడును." (స్వ. వి.)

కర్నూలు మునిసిపాలిటి

జిల్లాకలెక్టరుగారి విమర్శ

కర్నూలు, జూలై 23:—

కర్నూలుజిల్లా కలెక్టరగు శ్రీయం. శేషాద్రి ఐ. సి. యస్. గారు కర్నూలు మున్సిపల్ పరిపాలనను విమర్శించుచు మున్సిపల్ యెల్లలోనున్న యింకను అనేకలోడ్లను ముసిన పాలకులు వారు పరిచేయవలసియున్నదనియు, మొత్తము రోడ్లపై ఖర్చుచేయవలసిన రూ 19,360/- లలో రూ 11,404/- లే ఖర్చు చేసిరనియు, మిగతా సొమ్ముకూడ ఖర్చుపెట్టి పూడవలసిన దనిరి.

ప్రాథమికవిద్యవిషయమై కలెక్టరుగారు వ్రాయుచు పాఠశాలకు వెళ్లవలసిన పిల్లలలో సంఖ్య తక్కినదనియు, స్కూలుఫైనల్ పరీక్షలలో ఉత్తీర్ణులైనవారిసంఖ్య తక్కినందువల్ల నీటివిషయమై తాడ శ్రద్ధవహించవలసియున్నదనిరి.

పాశ్చాత్య వైద్యశాలలో జనము యెక్కువగా వచ్చుచున్నందువల్ల అచ్చట స్థలము చాలక చాల యిబ్బంది కలుగుచున్నదనియు, ప్రసూతిసంబంధమైన విషయములకు శిక్షణలకు ప్రత్యేక యేర్పాటులు చేయవలసినదని 1940-41 నివేదికలోనే తెలుపబడినప్పటికిన్ని యీ లోటు మున్సిపాలటీవారు యింకను పూర్తిచేయలే దనిరి.

ఆర్థికవిషయమై వ్రాయుచు వసూళ్లు కొద్దిగా హెచ్చినప్పటికిన్ని మొత్తముమీద పరిస్థితులు సంతృప్తికరముగా లేవనియు యింకను రూ 16564/- వసూలు చేయవలసియున్నదనియు, జనరల్ ఆదాయములో నుండి విద్యుచ్ఛక్తి కర్చు చేయవలసి వచ్చుటయే ఆర్థిక పరిస్థితుల అసంతృప్తికి కారణమనిరి.

మొన్న జరిగిన మున్సిపల్ మీటింగులో పై విమర్శన కౌన్సిలువారు రిశ్చాదు చేసిరి. (స్వ. వి.)

తిరుపతిపురపాలక సంఘం

తిరుపతి, జూలై 20:—

నిన్నటిదినం ఉపాధ్యాయుల అబ్దులు మతీరుసాహెబుగారి అధ్యక్షతను తిరుపతి పురపాలకసంఘ సమావేశం జరిగినది.

అజెండాలో వరుసక్రమమున లేని మూడు అంశములపై చర్చ జరుగవలెనని ఒక కౌన్సిలరు ఉపపాదించిన తీర్మానం అమోదింపబడి ఆ మూడు అంశములపై నుండుగ చర్చజరిగెను. ఈ మూడు అంశములు కొంతమంది కౌన్సిలర్లకు సంబంధించిన విషయములనియు, వీటివిషయమై క్రమబద్ధంగ చర్చజరుపుట తప్పనని చర్చ ముగిసిన పిమ్మట సభకువచ్చిన శ్రీ కె బాబుగారు ఆక్షేపణ తెలిపి సభకదలిపోయిరి. ఈ ఆక్షేపణ విచారించుచు ఈ తీర్మానములను రద్దుచేయవలయునని కోరుచు శ్రీ బాబుగారు కలెక్టరుగారికి వ్రాసిరి. (స్వ. వి.)

మునిసిపల్ కమీషనరుగారిపై అవిశ్వాస తీర్మానము

నరసారావుపేట, జూలై 21:—

స్థానిక మునిసిపల్ కమీషనరుగారిపై 11 మంది పురపాలకసంఘ సభ్యులు అవిశ్వాస తీర్మానమును వుపసాదించి నిన్నటిరోజున పురపాలకసంఘ అధ్యక్షులవారికి అందజేయగా వారు ఆ తీర్మానమును ఆగస్టు 2 వ తేదీ సమావేశములో చర్చించుటకు యేర్పాటుచేసిరి. (స్వ. వి.)

మోసపు వెండ్లి

ముద్దాయిలకు శిక్షలు

చిత్తూరు, జూలయి 23:—

చిత్తూరుజిల్లా చంద్రగిరియందు వివాహమైన సుమారు 18 సంవత్సరములు వయస్సుగల సుబ్బమ్మ యను నొక పడ్డెకులస్థురాలిని, ఆ గ్రామంలోనే బలిజకులమునకు చేరిన ఇద్దరు పురుషులును, నొక స్త్రీయును కలసి మోసగించి బళ్లారికి తీసుకొనిపోయిరి అచ్చట నిద్దరు వైశ్యులతో స్నేహము చేసుకొని వివాహయోగ్యులతో తాము పిలచుకొనివచ్చిన కన్య వైశ్యులల్లుర్లురాలనియు, వీరిరాలనిన్ని చెప్పిరి. దానిసత్యవైనా వైశ్యులు పెండ్లి చేసుకోవచ్చుననియు, అట్లు పెండ్లిచేసుకొన తలచినవారు తమకు కొంతధనమియ్యవలెనని యడిగినందున, వారందుకు సమ్మతించి యా జిల్లాలోని తమబంధువులలో నొకరికి పెండ్లి కేర్పాటుచేయించి పీర్లకు 450 రూపాయలను యిచ్చి వివాహముచేయించిరి.

వివాహానంతరము, దంపతులు కొంతకాలము సౌఖ్యము గానుండిరి. అప్పుడా సుబ్బమ్మ చంద్రగిరిలోనుండు తన తలిదండ్రులకు కనస్థితినింగూర్చి జాబువ్రాసెనట. దానిమీద, చాలకాలమునుండి వెదకుచుండిన తలిదండ్రులును, భర్తయున్ను, బళ్లారి జిల్లాలో నా గ్రామమునకు వెళ్లి సదరు సుబ్బమ్మను జూచి సమాచారమునంతయు తెలిసికొని పోలీసు అధికారులకు కంప్లయింటునిచ్చిరి. పోలీసువారు నచ్చటి వర్తకుల నిద్దరిని, చంద్రగిరి వాస్తవ్యులు ముగ్గురిన్ని అరెస్టుచేసి ఛార్జి పెట్టిరి.

వీరును చిత్తూరు అసిస్టెంటు సెషన్సు జడ్జి శ్రీ రామానుజ అయ్యంగారు విచారించి 2 వ ముద్దాయియైన ఆదుదానికి 6 సం॥ కఠిన శిక్షను, మొదటి ముద్దాయికి 2 సం॥ 3 వ వానికి 3 సం॥ శిక్షయున్ను విధించి 4, 5 ముద్దాయిలను బళ్లారి వైశ్యులను వదలివేసిరి బళ్లారి వర్తకులకు శ్రీ ఇ. వంగలరావుగారును, ప్రాసిక్యూషనుకు పబ్లిక్ ప్రాసిక్యూటరు శ్రీ వెంకటరమణ అయ్యగారు న్యాయవాదించిరి. (స్వ. వి.)

మద్యపానంవల్ల ప్రాణహాని

నల్గురు తలారుల మరణం

కర్నూలు, జూలయి 23:—

పత్తికొండతాలూకాకు చెందిన గిరిగట్ల గ్రామ సమీపములోనున్న యీతత్తోళ్ళ వద్దగల మొన్న ఆదివారం ఒకశవము పడియుండెను. ఈవార్త గ్రామ మేజిస్ట్రేటుకు తెలియగానే 3 తలారులకు ఒక పెట్టెని కావలియుంచి పత్తికొండ సబ్ యిన్‌స్పెక్టరు గారికి వార్తపంపెనట. అంతలోపల పీకటి పడగానే శవమును కాపలా కాయుచుండిన వారు దగ్గరనున్న యీతతో పులోకి పోయి కొంచము కల్లుత్రాగుటకు యిచ్చకలిగి రహస్యముగా యీతి చెట్టుకు వ్రేలాడ కట్టబడిన ముంతలలోని కల్లు త్రాగివచ్చి పడుకొనిరట. మరుసటిరోజు ఉదయం యీ నలుగురుకూడ చనిపోయిరి.

ఈ కల్లులో విషపదార్థ మనుమానమనియు, అందువల్ల దానిని త్రాగిన వారందరు మరణించిరనియు ఈవిధంపబడుచున్నది. ఈవిధంగా మరణముల విషయమై పోలీసు విచారణ గావించుచున్నారు. (స్వ. వి.)

స్పెషలుకోర్టులో శిక్ష — అప్పీలులో రద్దు

కర్నూలు, జూలై 23:—

ఇంతకుపూర్వం కర్నూలుజిల్లా కాంగ్రెసుసంఘమునకు సంయుక్తకార్యదర్శిగానుండిన మంషీర్ బేగ్ సాహెబుగారు 1942 సం॥ క్రిమినల్ కోర్టు ఆర్డినెన్సు 13 ప్రకారం దేశరక్షణనిబంధనలు 39(6) క్రింద ఒకసంవత్సరము కఠిన జైలు కర్నూలు స్పెషల్ సబ్‌డివిషనల్ మేజిస్ట్రేటు విధింపబడిన దానిపై అతను 1943 సం॥ 19 ఆర్డినెన్సు ప్రకారం అప్పీలు చేసుకోగా జిల్లా సెషన్సు జడ్జి శ్రీ ఆర్. శివరామకృష్ణన్ ఐ. సి. ఎస్. గారు నిన్నటిదినం తీర్పు ఇచ్చిరి.

ప్రాసిక్యూషనువారు తెలిపిన ప్రకారం మంషీర్ బేగ్ గారు గత అక్టోబరునెల 28 వ తేదీనాడు కొన్ని ఆక్షేపణీయమైన కరపత్రములు తన స్వాధీనములో నుంచుకొని నమ్మకస్థుల వద్దగల పెళ్లుచుండగా స్థానిక సబ్ యిన్‌స్పెక్టరుగారు అతనిని అరెస్టుచేసినట్లు తెలుపబడెను.

జడ్జిగారు తన తీర్పులో ముద్దాయిపై నేరము సరిగా రుజువుకాలేదనియు, ముద్దాయిని విడుదల చేయవలసినదనియు తెలుపుచు ముద్దాయిపై వేసే నేరములేనివో అతనిని తక్షణం విడుదల చేయవలసినదని ఉత్తరవు చేసిరి. (స్వ. వి.)

సేవాగ్రాం ఆశ్రమవాసి అరెస్టు

హిందూపురము, జులయి 23:—

పలుసంవత్సరాలుగా సేవాగ్రాం ఆశ్రమమునందుండిన శ్రీ ప్రభాకరుగారు కొద్దిరోజుల క్రితం హిందూపురము "సేవామందిర"మును దర్శించను వచ్చియుండిరి. వీరు అనంతపురం జిల్లావాసులు.

నిన్నటి మధ్యాహ్నము అనంతపురము పోలీసుశాఖవారిచే వీరు అరెస్టుకాబడి అనంతపురమునకు గొంపోబడిరి. (స్వ. వి.)

ఆంధ్రదేశ వార్తలు

ఆదవాని

జూలై 22:—శ్రీయుత మేదేపాలు సంజీవప్ప అండుపన్సువారు నేడు 22-7-43 వీధులకు అన్నప్రదానము చేసిరి. దాదాపు రెండు వేల జనము భోజనము చేసిరి. 65 సంచుల బియ్యం వండిరి. (స్వ. వి.)

అవనిగడ్డ

జూలై 19:—అవనిగడ్డ దివి సోషల్ క్లబ్ వార్షికోత్సవము నిన్న జరుపబడెను కీర్తిశేషులైన శ్రీ పైలవరపు రామచంద్రరావుపంతులుగారి (మాజీఅధ్యక్షుడు), బష్టు పొటోను శ్రీ దివి సబ్‌డివిజనల్ ఆఫీసరు వారిచే బహిరంగపర్చబడెను. (స్వ. వి.)

చెరుకుపల్లి

నిడుబ్రోలు, జూలై 21:—

చెరుకుపల్లి ఆర్యవైశ్యసంఘము వారు శ్రీ కన్యకాపరమేశ్వరీసత్రములో శ్రీ బి. సుబ్బారావుగారి అధ్యక్షతక్రింద సమావేశమై ఆర్యవైశ్య వ్యాయామ సంఘమును స్థాపించిరి.

సంఘ కార్యదర్శిగా శ్రీ బైపాని సుబ్బారావుగారిని యెన్నుకొనిరి. (స్వ. వి.)

చోడవరం

జూలై 20.— స్థానిక మహిళాసమితి యాజమాన్యమున శ్రీ కేపా బాలకామేశ్వరమ్మ పట్టమహిషి వార్షికోత్సవము యీనెల 16 తేదీని శ్రీ బాలకామేశ్వరీ ధర్మసత్రమందు శ్రీయుత కందర్ప కామేశ్వరమ్మగారి అధ్యక్షతను జరుపబడెను. ఆ సందర్భమున ఆయుర్వేద వైద్యురాలు శ్రీ గరిమెళ్ల సత్యవతమ్మగారిని, మహిళాసంఘము తరపున సూతనవస్త్రములతో బహూకరించిరి. (స్వ. వి.)

ఆంధ్ర విశ్వవిద్యాలయ పరిశోధక విద్యార్థి సంఘము

గుంటూరు, జూలై 21:—

సైనంసంఘంవారు సమావేశమై 1943-44 సంవత్సరమునకు శ్రీ వి. లక్ష్మీనారాయణ (ఎం. ఎ) గారిని అధ్యక్షులుగాను, శ్రీ ఎం కనకరాజు (బి. ఎస్ సి హానర్సు) గారిని ఉపాధ్యక్షులుగాను, శ్రీ వి. ఆర్. కె. తిలక్ (బి. ఎ. హానర్సు) గారిని, శ్రీ ఆర్. జి. రామనాథం (బి. ఎస్ సి. హానర్సు) గారిని కార్యదర్శులుగాను ఎన్నుకొనిరి. (ఒ. వి.)

మదరాసు రేడియో

(27-7-1943 మంగళవారం)

మదరాసు 1. 211 మీటర్లు. ఉదయం:

7-30 గం. స్వాగతం. 7-40 గం. కార్డులు 7-50 గం. తమిళమున వార్తలు. 8-0 గం. కార్డులు. 8-15 గం. ఆంగమున వార్తలు. 8-30 గం. సి. యస్. సీతారామన్ (గాత్రం) 9 0 గం. ముగింపు.

మధ్యాహ్నం: 1-0 గం. స్త్రీలకై ప్రసారం (తమిళం) 1-30 గం. ఆంగ్లమునవార్తలు 1-40 గం. కార్డులు. 2-0 గం. తమిళము: వార్తలు. 2-5 గం. కార్డులు. 2-10 గం. వి. జే. వర్మ (మురలి) 2-30 గం. హైస్కూళ్లకై ప్రసారం. 3-30 గం. ముగింపు.

సాయం: 4-30 గం. పిల్లలకై ప్రసారం. (తెలుగు) 5-0 గం. యూరోపియను సంగీతం. 5-30 గం. ఏ ఐ. ఆర్. విద్వాంసుడు (వీణ) 5-45 గం. బి. విశ్వేశ్వరమ్మ (గాత్రం) 6-15 గం. కార్డులు. 6-30 గం. ఆంగ్లమున వార్తలు. 6 40 గం. వాణిజ్యవార్తలు. 6-45 గం. జంత్రసమ్మేళనం. 7-0 గం. వి. జే. వర్మ (మురలి) 7-35 గం. తమిళమున వార్తలు. 7-45 గం. తమిళమున తర్కం 8-0 గం. పొలమూరు రామభాగవతరు (గాత్రం) 9-15 గం స్థానికప్రకటనలు. 9-20 గం. ఆంగ్లమున వార్తలు. 9-30 గం. బి. బి. సి. వార్తలు 9-45 గం. దేశానికై సేవకూర్చి ప్రసంగం. 10-0 గం. జి. విశ్వేశ్వరమ్మ (గాత్రం) 10-30 గం. ముగింపు.

మదరాసు 2. 48.73; 41.27 మీటర్లు. ఉదయం: 7-30 గం. నుండి 7-40 గం. మదరాసు 1 లో వలె. 7-40 గం. తెలుగులో వార్తలు. 7-50 గం. కార్డులు. 8-0 గం. నుండి 9-0 గం. వరకు మదరాసు 1 లో వలె. 9-0 గం. ముగింపు.

మధ్యా: 1-0 గం. నుండి 2-0 గం వరకు మదరాసు 1 లో వలె. 2-0 గం. కార్డులు. 2-5 గం. తెలుగులో వార్తలు. 2-10 గం. నుండి 3-30 గం. వరకు మదరాసు 1 లో వలె. 3-30 గం. ముగింపు.

సాయం: 4-30 గం. నుండి 5-20 గం. వరకు మదరాసు 1 లో వలె. 5-30 గం. గానలహరి. 5-45 గం. నుండి 6-15 గం. వరకు మదరాసు 1 లో వలె. 6-15 గం. మళయాళంలో వార్తలు. 6-22 గం. కన్నడమున వార్తలు. 6-30 గం. నుండి 7-0 గం వరకు మదరాసు 1 లో వలె. 7-0 గం. ఆదర్శ పన్నిహితులు. వైజాగూర్చి తెలుగులో ప్రసంగం. 7-10 గం. గ్రామీయులకై ప్రసారం. 7-45 గం. నుండి 9-20 గం. వరకు మదరాసు 1 లో వలె. 9-20 గం. విరామం. 9-30 గం. కార్డులు. 9-45 గం. నుండి 10-30 గం. వరకు మదరాసు 1 లో వలె. 10-30 గం. ముగింపు.

వేలం నోటీసు

ఇందుమూలముగా యెల్లరకు తెలియజేయునదేమనగా కడపలోనున్న మునిసిపల్ ముద్దుకృష్ణా థియేటరులో 1946 సం॥ మార్చి 31 వ తేదీవరకు సినీమాలను ప్రదర్శించు కొనుటకు 1943 సం॥ ఆగస్టు 10 వ తేదీ మంగళవారము నాడున్న ఆఖరైనచో తరువాత రోజులలో 7 ఉదయం గం. 9-30 లకు కడప మునిసిపల్ ఆఫీసునందు మునిసిపల్ కమీషనరుగారిచే బహిరంగముగా కవులు యేలం జేయబడును

అమ్మకమునకు సంబంధించిన సాధారణ షరతులకు తి-8-43 వ తేదీలో పుగా, అడ్డనవ్రాసి వీటికి అంటించిన కవరుతో మునిసిపల్ ఆఫీసుకు వ్రాసి తెలిసికొనవచ్చును.

జి. నరసింహాస్వామి,
మునిసిపల్ కమీషనరు, కడప.

గుడ్డ తుంపులు

గుడ్డ తుంపులకు మీరు ఆర్డరు యిచ్చేముందు, పూర్తి వివరాలుగల మాధరలు తెలుసుకొనండి. సరసమైన ధరలు. నాణ్యమైన సరకు.

VERMA BROTHERS, Prospect Chambers, Hornby Road, Fort, Bombay.

ఉచితం

మా మాడరన్ గోల్డు, దాని ఆభరణాల ఏజన్సీకి నేడే దరఖాస్తు చేసుకొనండి. ఇది గిటురాతిపై అసలుబంగారంవలె నుండును తీగెలుగాను, రేకులుగాను సాగకొట్టవచ్చును. 4 తులాల మాడరన్ గోల్డు ఒకజత ఫ్యాన్సీ గాజులు, ఒకజత చెవిపోసులు, ఒక ఉంగరం, పతకముతో ఒక గొలుసు కాంబినేషనుగా పంపబడును.

ఆభరణాల పూర్తిక్యాటలాగు వివరములు ఉచితము. నేడే వ్రాసుకొనండి. రేపు ఆలస్యం కావచ్చును. 4ఖ(2-109)

MODERN GOLD INDUSTRIES, P.B. 203 (A. P. M.) LAHORE.

ఇండియన్ బ్యాంకు లిమిటెడ్

హెడ్డాఫీసు:-ఇండియన్ బ్యాంక్ బిల్డింగ్సు, నార్తు బీచిరోడు-మద్రాసు.

బ్రాంచి ఆఫీసులు: ఎస్‌ప్లనేడ్, మౌంటు రోడు, ట్రిప్లికేన్, మైలాపూరు, త్యాగరాయ నగరు, పురశువాకం.

మద్రాసు ప్రెసిడెన్సీలో అన్ని ముఖ్యమైనచోట్లను బొంబాయిలోను బ్రాంచీలు సబ్ ఆఫీసులు కలవు.

అనుమతిపొందిన మూలధనము రు. ఒకకోటి
యిన్యూచేయబడి చందా వేయ
బడిన మూలధనము రు. 60,00,000
చెల్లించిన మూలధనము
(30.6-43) రు. 27,57,336
రిజర్వు నగదు నిధులు రు. 28,01,800
మొత్తం రాబడులు రు. 8 కోట్లకు పైగా

సేవింగ్సు బ్యాంక్ అకౌంట్లు రు 5/- లు నుండి పైగా తీసికొనబడును. దినవారీ నిలవ మీద వడ్డీ పాలుకు 2½% చొ॥ న యివ్వబడును.

ఎస్. గోపాలఅయ్యర్,
శెక్రటరీ.

వసంత కుసుమాకరము

మధుమేహము, రాచకురుపులు, జీర్ణసుఖవ్యాధులు, శుక్లనష్టము, నరముల బలహీనతకు, అతిమూత్రము, తెల్లకుసుమవ్యాధులకు, బాగుగ పనిచేయును. మా ఔషధము, పాశ్చాత్యదేశములయందు వాడబడి ప్రఖ్యాతి గాంచినది.

1 తులము రు. 20-0-0. చేటలాగు, సలహా ఉచితము.

శ్రీ కృష్ణ ఆయుర్వేదఫార్మసీ, ఏలూరు.

నేను నీ పుత్రానని ఎవరన్నారమ్మా!

కోపించుకోకు, చిన్నా. ఎవరో, జమ్మిగారి 'లివర్ క్యూరో' సంగతి తెలియనివాడు అన్నారుట్లే.

జమ్మిగారి లివర్ క్యూర్

శిశువుల లివర్, స్లీన్ వ్యాధులకు ఆశ్చర్యమనువారిని. అన్నిచోట్ల అమ్మబడును.

జమిత వెంకటరమణయ్య అండు సన్స్

మైలాపూరు, మద్రాసు. నబ్ ఆఫీసు:-కుంభకోణం. (యస. వి. వైద్య.)

బ్రాంచీలు:- బొంబాయి, కలకత్తా, లక్నో, తిరుచినాపల్లి, పెంగుపూను, విజయనగరం.

సంతానము తప్పక కలుగును

మందుఖరీదు రూ. 3 లు మాత్రమే

వివాహం ఐన తర్వాత చాలాకాలంవరకు బిడ్డలు కలుగని స్త్రీలు మా మందును వరసగా ఏడు రాత్రులు పుచ్చుకొన్న సంతాన వతులగుదురు. 7 రోజులు భర్తసంబంధం లేకుండ మా "ప్రెగ్నాలో" వాడవలెను. 8-వ రాత్రినుండి నియమము అక్కరలేదు. ఆమె గర్భవతి యగును. యీ మందు వేలమంది స్త్రీలకు సంతాన భిక్ష పెట్టింది.

ఒక "ప్రెగ్నాలో" సీసాలో యేడుమాత్రలు లుండును.

వెల రూ. 2/8/- పోస్టేజి రు. 0—9—0 వేరు.

ఆర్డర్లను యీ దిగువ అడ్రసుకు పంపుకోండి:—

లేడీ డాక్టర్, జెనానా దవాఖానా,
సి. డి. టి. పో. బా. 34, ఢిల్లీ.

LADY DOCTOR, ZENANA DAWA KHANA,
C. D. T. Post Box 34, DELHI.

[illegible] ప్రొఫెసర్ శంకుర్ గారు మీకు ఆస్థాన్యం [illegible] వ్యాధి విరూపణచేస్తారు. మంత్రశక్తిచేతను యోగ చికిత్సచేతను వశములలోకి తత్వ, పక్షవాతం, అతి మూత్ర వ్యాధి, నపుంసకత్వము, ఉన్మాదం, మూర్ఛ, అపస్మారం మొదలైన పురాణవ్యాధులకు [illegible] చేస్తారు.

సంప్రదించుటకు [illegible]

ఉదయం గం. 8 లు నుండి గం. 12 వరకు. సాయంత్రం గం. 4 లు నుండి గం. 6 వరకు.

పనిలంతా ఆ [illegible] తెలియజేయుచున్నారు.

30, వరాంటురోడ్డు,
మద్రాసు, ఇంపీరియల్ బ్యాంకు (పక్కన)

మా ఫ్రెంచి అర్జు ఫోటోలు చూచినగాని మీరు అధునిక పురుషులు కాలేరు

వెల 100 రూ. 20/-లు
20 రూ. 5/-లు.

పోస్టేజి, ప్యాకింగులకు అదనం 0-8-0 లు స్టాంపులు పంపిన కాంబిలు పంపబడును.

F-1(2-85)

FEDERAL INDUSTRIES,
P. B. 330, Lahore.

అధిక్షేప

చూపులకు అందమూ, ధారణ యోగ్యత, మన్నిక, గట్టితనమూ

సౌందర్యమును పెంపొందించుటలో సాటిలేని

అరవింద

పరిశుభ్రత

మ్యాచ్చులూ

మంచి వస్త్రములు కొనగ లందులకు ఈ మార్కు గమనించండి

A.V. 4

సంఘ అభివృద్ధి కేసు తీర్పు

సంపాదకునకు రూ 1000 జరిమానా

మదరాసు, జూలై 28:—

శ్రీ సి. రాజగోపాలాచారిగారు తెల్పిన సంఘాభివృద్ధి చట్టపుకేసులో ప్రధాన కార్యదర్శి శ్రీ జి. వంకటేశ్వరరావుగారు యీరోజు తీర్పునిచ్చారు.

ఇంటరోగేటరీలు సంఘాభివృద్ధి సంపాదకుడు శ్రీ సి. రాజగోపాలాచారిగారు సంతకాలు పెట్టలేదు కనుక 500 క్రింద రూ 1000 జరిమానాయన్నూ లేదంటే 6 నెలలు సశ్రమ శిక్షనూ విధించారు. [illegible] రూ 500 లు జరిమానాయన్నూ లేదంటే 3 నెలల సశ్రమ శిక్షనూ విధించారు.

[illegible]

రాజగోపాలాచారిగారు రాలేదు

1942 ఆగస్టు 14 వ తేదీన ముద్రాయిలు [illegible] మూలాధారముగా సంపాదకులు శ్రీ సి. రాజగోపాలాచారి ఆగస్టు ఆల్లరులలో సంబంధం ఉందని ప్రచురించియుండిరి. దానిపై శ్రీ సి. రాజగోపాలాచారిగారు [illegible] ముద్రాయిలపై పరువునష్టమునకు కేసును వేశారు. వారిక్షేమమను తరఫున 5 మంగళ సూత్రాలు [illegible] అయిదుగురు సాక్షులు వినా [illegible].

మేజిస్ట్రేటు తీర్పు

పైన తెలిపిన విధముగ ముద్రాయిలకు శిక్ష విధించుచూ మేజిస్ట్రేటు యిట్లు చెప్పిరి:...

ప్రజాభిప్రాయమును తీర్చి నిర్దుష్టమగు తీర్పు [illegible] ప్రధాన కార్యదర్శి శ్రీ జి. వంకటేశ్వరరావుగారు యీరోజు తీర్పునిచ్చారు.

[illegible]

కృష్ణ వరదలు

నష్టంగూర్చి కలెక్టరు రిపోర్టు

మదరాసు, జూలై 26:

కృష్ణాజిల్లా కలెక్టరు ప్రభుత్వమువారికి 24 వ తేదీన కృష్ణ వరదలవలన కలిగినట్టి నష్టపు తంతి సందేశము యిట్లు తెలిపిరి:—

తెనాలి తాలూకాలో 5 గ్రామాలకు నందిగామ తాలూకాలో 12 గ్రామాలకు వరద తగిలెను. ఏప్పటికి మెరక పంటలు నీట మునిగి కొంత కొట్టినవి.

తెనాలి తాలూకాలో 10 గ్రామములు 2 యింట్ల మాత్రము పడిపోయినవి. పశువులవి అట్టేమీమలు కలుగలేదు. ప్రాణ నష్టము ఏమీలేదు.

పశ్చిమపల్లి తాలూకాలో

కరువు-వరదలు

విరివిగ ప్రభుత్వసహాయం అవసరం

మచిలీపట్నం, జూలై 24:—

[illegible] గోపాలకృష్ణయ్యగారిట్లు వ్రాయుచున్నారు:—

పశ్చిమపల్లి తాలూకాలో అన్నపుమడులు, పెద్దంగొండి పిర్కాలలో తిండిలేక, పనిలేక, యింతవరకు వానలులేక ఎడలుచేసిన పంటపులకు మేతలేక అంటువ్యాధులతో బాధపడుచున్నవి. ఇంతటితో వారికి బాధ చాలదేమో యన్నట్లు కృష్ణానది వరదలు [illegible] 16 వ తేదీనుండి పూర్తి ఉధృతంగా వస్తున్నవి. ఈ తాలూకాలో [illegible] గ్రామం మొదలు [illegible] 25 గ్రామాలు సుమారు 40 మైళ్ళ [illegible] ఉన్న భూములు యిప్పుడు [illegible] వరదకు కడిగివేయబడినవి. కృష్ణప్రాంతంలో ఎక్కడనున్నా [illegible] మొదలైనవి వరదయందు పూడిపోయినవి. [illegible] నష్టం అయిపోయినవి. [illegible] కృష్ణా తీరంగా ఉన్న పెదకూరపాడు [illegible] కూడా జత అయిపోయింది.

ఈ వరదనుగురించి పశ్చిమపల్లి తాలూకా రైతుసంఘ కార్యదర్శి తాలూకా యువజన సంఘ కార్యదర్శి పశ్చిమపల్లిలో 18 వ తేదీ తహసీలుదారును కలిసి పరిస్థితి వివరించగా [illegible] పూర్తి వివరాలు పెట్టుటకు వరద, కొండ, అడవులు, కయ్యలుపోయినవి. అయినా తాలూకాలో మానుపోలు జరుగుచున్నవి. పాపం ఎంత నష్టం జరిగిందో ఊహించలేకున్నాం. విత్తనాలన్నవే 2 లక్షల ఖరీదుండవచ్చు. ఇంక జనవత్సరం, పశువత్సరం, అస్తిపత్రం [illegible] కనుమరుగాని తేలదు. ఇప్పటికి అంచనా 3 లక్షలవరకు ఉంటుంది.

ప్రభుత్వం వెంటనే నివారణోపాయం తలపెట్టాలి. నష్టపడిన విత్తనాల ఖరీదు [illegible] యివ్వాలి. వరదముప్పునకలో ఈ సంవత్సరం ప్రజలకు [illegible] కష్టం. అట్లాంటి ప్రాంతాలకు [illegible] ప్రభుత్వ రిమిషను యివ్వాలి. విత్తనాలు నష్టమయితే తిండి గింజలు విరివిగా పండించేటట్లు చేయాలి. [illegible] అప్పులు, వ్యవసాయానికి [illegible] యివ్వాలి. నష్టపడిన యింట్లకు [illegible] యివ్వాలి. మరి అప్పులు [illegible] తీసి ఉపశమనం చేయాలి.

ముద్దికెరలో లాటీ

కర్నూలు, జూలై 22:—

[illegible] తాలూకాకు చెందిన ముద్దికెర గ్రామములో ప్రజలకు కావలసిన ఆహార పదార్థములు [illegible] ఆ గ్రామములోనున్న భూపతి సత్యనారాయణ అను [illegible] అంగడిలో [illegible] బియ్యపు సందులు [illegible] ఇతర ఆహారపదార్థములను [illegible] పోయినవి. పదార్థాలలో పోలీసులు [illegible] పోయినవి. దీనిపై పెద్దమనలో [illegible] శ్రీ విశ్వనాథంగారును, [illegible] పోలీసు యిన్స్పెక్టరును ముద్దికెరకు వెళ్లి విచారణ జరుపుచున్నారు.

(స్వ. వి.)

శ్రీ కొమ్మారెడ్డి

బ్రహ్మయ్యగారి విడుదల

పిలూరు, జూలై 22:—

[illegible] వాస్తవ్యులైన శ్రీ కొమ్మారెడ్డి బ్రహ్మయ్యగారును, అతిథిగారు [illegible] తమ [illegible] పూర్తి [illegible] విడుదల చేయబడి స్వగ్రామము చేరుకొనిరి.

(స్వ. వి.)

సర్ విజయరాకు వీడ్కోలు

క్షామనిధికి విరాళాలు

మదరాసు, జూలై 26:—

ఆంధ్రమహాసభాధ్యక్షులు సర్ విజయరాఘవాచారి మదరాసు విచ్చేసి పలువురి [illegible] శ్రీ రాజా మురళీకృష్ణరావుగారు నివాసమందిరములో [illegible] స్వగృహంలో అల్పాహారవిందు గావించారు. [illegible] సంకటపు బ్యారావు, [illegible] సుబ్బారావు, [illegible] సోమయ్య, శ్రీ [illegible], [illegible], [illegible], [illegible], [illegible] శేషగిరి పత్యనారాయణ, [illegible] శేషమ్మ, [illegible] కృష్ణశాస్త్రి [illegible] గుర్రాబాయి, [illegible] [illegible] కృష్ణారావు [illegible] [illegible] శ్రీమతి లక్ష్మీబాయిగారు [illegible] [illegible].

ఆ సందర్భంలో [illegible] క్షామనిధికి [illegible] విరాళాలు యివ్వబడినవి. శ్రీ [illegible] మురళి కృష్ణరావుగారు రూ 116 లు. శ్రీ మురళి కృష్ణరావుగారి [illegible] శ్రీమతి [illegible] రాజ్యలక్ష్మిగారు [illegible] [illegible], శ్రీ రాజ్యలక్ష్మిగారి తల్లిగారు రు 216 లు. శ్రీ రాజ్యలక్ష్మిగారి తండ్రి సర్వారావు [illegible] జమీందారుగారు రు 116 లు.

రాయలసీమ క్షామనిధికి మొత్తం రు 64127-3-7 లు లభించాయి

అనంతపురం, జూలై 26:—

ఆంధ్రమహాసభాధ్యక్షులు సర్ విజయరాఘవాచారి, ప్రధానకార్యదర్శి పశ్చిమపల్లి పట్టాభిరామయ్య, కోశాధికారి నరసింహారావు పంతులు, సభ్యులు కీ. శే. సుబ్బారావు, వి. ఎస్. శాస్త్రి, వ్యవసాయ నారాయణమూర్తి, కోమర్రు లక్ష్మీపతిగార్లు ప్రొద్దు యిచ్చిన యీనాటి మధ్యాహ్నం 12 గంటలకు అనంతపురంవచ్చారు. వీరికి స్వాగతి యివ్వడానికి చాలామంది విద్యార్థులన్ను అనంతపురం జిల్లా కరువు సంఘం అధ్యక్షుడు రావు సాహెబు ఎస్. శ్రీనివాసులు, జోతాధికారి టి. వెంగలరాయరెడ్డి, జిల్లాబోర్డు అధ్యక్షుడు పి. లక్ష్మయ్యగార్లు మొదలైన ప్రముఖులున్ను ముందుగానే స్టేషనుకు వచ్చారు. ఆ ప్రొద్దు స్టేషనుప్లాటుఫారమువద్ద నిలబడగానే విద్యార్థులు గంధర్వరాజ్యనులతోను జయధ్వనులతోను సర్ విజయరాఘవాచారికి స్వాగతమిచ్చారు. ప్రముఖులు సర్ విజయరాఘవాచారికి పుష్పమాలలు వేశారు. [illegible] సర్ విజయరాఘవాచారితో అనంతపురం వచ్చారు. ఇప్పుడు [illegible] [illegible] [illegible]